30244

"బాణం" మార్కు కర్పూరం వత్తులు మరియు
"రెయిన్ బో" "RAINBOW" అతి సువాసన గలఅగరుబత్తి
లనే ఎల్లప్పుడు వాడండి.
Manufactured by:-
ANUPAMA INDUSTRIES,
12-14 Kazi Sayed St., Bombay 9.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52. సంచిక 271

టెక్స్‌మో మోటార్లు & పంపులు
Phone. 2347
Grams: Texmotor
TEXMO
ఒక సంవత్సరము గ్యారంటీ
టెక్స్‌మో ఇండస్ట్రీస్, పాత్రుని రోడ్, విజయవాడ-1

విజయవాడ, మంగళవారం 4-1-1966 THE ANDHRA PATRIKA MORNING *** 6 పుటలు : 10 పైసలు

తాష్కెంట్ నగరంలో భారతప్రధాని శ్రీ శాస్త్రికి ఘనస్వాగతం

సోవియట్ భూమిపై విజయం సాధించగలరని కోసిగిన్ ఆకాంక్ష

సోవియట్ ఆధ్వర్యాన ఈ ఉదయమే భారత పాక్ అధినాయకుల చర్చలు ప్రారంభం

తాష్కెంట్‌లో సభ ఏర్పాట్లు

తాష్కెంట్, జనవరి 3 : సోవియట్ మధ్యఆసియాలో పెద్దనగరమైన తాష్కెంట్ నగరం నేడు ఎటుచూసినా రంగురంగులతోరణాలతో, పతాకాలతో కప్పులపండుగగా వుంది. భారత ఉపఖండంలో శాంతిస్థాపన కోసం సోవియట్ ప్రధాని శ్రీ కోసిగిన్ ఈ నగరంలోనే భారత్—పాక్ నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఉజ్బెకిస్తాన్ రాజధాని నగరమైన తాష్కెంట్, నగరవాసులు భారత్—పాకిస్తాన్ ప్రాధికులరాకకోసం ఆదుర్దాగా ఎదురు చూస్తున్నారు. ఉభయ దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడడానికి అనువైన వాతావరణం ఈ సమావేశంవల్ల ఏర్పడగలదన్న ఆశాభావంతో వారున్నారు.

ఇరుగు పొరుగు ప్రజల మైత్రిని విచ్ఛిన్నం చేయడానికి స్వాతంత్ర్యంకోసం, మంచి భవిష్యత్తుకోసం వారు కలసి పైకి పోరాడుం

(మిగతా 3 వ పేజీలో)

సోవియట్ రష్యా ప్రభుత్వం ఆధ్వర్యాన ఇక్కడ ఏర్పాటయిన భారత్, పాక్ అధినాయక సమావేశంలో పాల్గొనేందుకు భారత ప్రధాని శ్రీ శాస్త్రి ఢిల్లీనుండి బయలుదేరి నేడిక్కడికి వచ్చారు.

విమానాశ్రయంలో సోవియట్ ప్రధాని శ్రీ కోసిగిన్, తదితర సోవియట్ ప్రముఖులు ఘన స్వాగతం ఇచ్చారు.

శాస్త్రి, అయూబ్‌ల మధ్య చర్చలు మంగళవారం ఉదయం ప్రారంభం అవుతాయి.

శ్రీ శాస్త్రి విమానాశ్రయంలో సోవియట్ భూభాగంపై అడుగుపెట్టేవరకి నీలాకాశంలో సూర్యకిరణాలు ప్రకాశవంతంగా ప్రసరించి వున్నాయి.

శ్రీ శాస్త్రి తెల్లని షేర్వాణీ దోవతీ ధరించి తాష్కెంట్‌పై అడుగుపెట్టారు. వెంటనే అరుణ సోవియట్ ప్రధాని శ్రీ కోసిగిన్ హృదయపూర్వక స్వాగత ఘనస్వాగతం ఎదురువచ్చి కరచాలనం చేశారు. ఈ దృశ్యం చాలా సేపు చూచువారు ఆనందం మేరకు కొనసాగింది. నాయకు లిరువురు ఒకర్ని ఒకరు పరామర్శించుకుంటూ పలుకుకున్నారు.

"మీకు స్వాగతం చెప్పడానికి నాకు చాలా సంతోషంగా వుంది" అని శ్రీ కోసిగిన్ అన్నారు.

ఆయన చేతులను తన చేతులలో పుంచుకునే శ్రీ కోసిగిన్ శ్రీ శాస్త్రి ఆరోగ్యం గురించి కుశల ప్రశ్న చేశారు. భారత, రష్యా మైత్రిని ప్రస్తావించారు.

"మీరు చాలా ఉత్తమమైన పైఖరిని మా సట్టు చూపారు" అని చర్చల ఏర్పాటుపై శ్రీ శాస్త్రి కృతజ్ఞత చెప్పారు.

"మా సోవియట్ భూభాగంపై మేము మీకు అంతా విజయాన్నే ఆకాంక్షిస్తాం అని శ్రీ కోసిగిన్ అన్నారు.

అటు తర్వాత శ్రీ కోసిగిన్ శ్రీ స్వరణ్‌సింగ్‌కు, దక్షిణ మంత్రి చవాన్‌కు తతిమ్మా నాయకులకీ స్వాగతం చెప్పారు.

ప్రధాని శ్రీ శాస్త్రికి ఆ తర్వాత తతిమ్మా సోవియట్ నాయకులు స్వాగతం చెప్పారు.

వీరితో ఉజ్బెకిస్తాన్ అధ్యక్షులు శ్రీమతి ఎన్. నాస్రీద్దీనోవా సోవియట్ దక్షిణ మంత్రి హబ్రుల్ లాడిలుయిన్ మరియోనోస్కీ విదేశాంగ మంత్రి అంద్రీగ్రోమికోలు వున్నారు.

మాస్కోతోపాటే రాయబారి కూడా విమానాశ్రయంలో శ్రీ శాస్త్రికి స్వాగతం చెప్పే నిమిత్తం వచ్చి వున్నారు.

ప్రధానికే సైనిక వందన స్వీకారం

శ్రీ కోసిగిన్ కూడా రాగా ప్రధాని శాస్త్రి సోవియట్ త్రివిధ దళాలు అందించిన సైనిక గౌరవ వందనం స్వీకరిస్తున్నారు.

భారత, రష్యా ఉజ్బెకిస్తాన్‌ల జాతీయ గీతాలతో వాద్యాలు మ్రోగాయి.

బాలబాలికలు శాస్త్రికి పుష్ప గుచ్చాలు అందించారు.

భారత్, రష్యా ప్రధానులు భరుపురు టూపు లేని కారులో ఆతిథి భవనానికి వెళ్లారు.

విమానాశ్రయంలో అంతా కనుల పండుగగా ఆలంకరించారు.

దారి పొడుగునా ప్రజలు బారులు తీరి నిలబడి హర్షధ్వానాలు చేశారు.

అంతకుపూర్వం శ్రీ అయూబ్‌కు శ్రీ కోసిగిన్ స్వాగతం అందించారు.

చర్చలు ఫలప్రదమై పరిష్కారం కుదరవచ్చు

తాష్కెంట్‌కు బయలుదేరుతూ శాస్త్రి ప్రకటన: ఢిల్లీలో ఘనంగా వీడ్కోలు

న్యూఢిల్లీ, జనవరి 3 :

"ఏదో ఒక విధమైన పరిష్కారాన్ని కుదుర్చుకోవటంలో" పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌తో తమ చర్చలు ఫలప్రదం కాగలవనే ఆశాభావంతో ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడినుంచి తాష్కెంట్‌కు బయలు దేరి వెళ్ళారు.

"సత్ఫలితం కలుగగలదనే ఆశిద్దాం. యావద్భారత జాతి శుభాకాంక్షలతో వెళ్లుతుండటంలో సరియైన శక్తి ఇమిడి ఉన్నది" అని శ్రీ శాస్త్రి అన్నారు.

కేంద్రమంత్రులు, ముఖ్యులు ప్రధాన సేనానులు, పార్లమెంటు సభ్యులు, అనేకమంది ప్రజలు ప్రధాని శ్రీ శాస్త్రికి పాలం విమానాశ్రయంవద్ద సమాదరణ వీడ్కోలు చెప్పారు.

విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, దక్షిణ మంత్రి శ్రీ వై.బి. చవాన్ కేంద్రప్రభుత్వ ఉన్నతాధికారులు ప్రధానివెంట తాష్కెంట్‌కు వెళ్లారు.

ప్రధాని శ్రీ శాస్త్రి అయిదు బృందం పయనిస్తున్న ఎయిర్ ఇండియా విమానం నేడు ఉదయం 9—30 లకు ఢిల్లీనుంచి బయలుదేరింది.

తాష్కెంట్ విమానాశ్రయం వద్దకు "త్రివర్ణ పతాకం ఎగురవేయండి" అని విమానాశ్రయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ శ్రీ శాస్త్రి అన్నారు.

"తాష్కెంట్ పయనం మరించి ఇప్పటికి తొమ్మిదో సారి సమస్యలు చెప్పాను. ఇది మనమైనదిగా గురుతర కార్యభారం. చర్చించవలసిన సమస్యలు అత్యంత క్లిష్టమైనవి. లక్ష్యశుద్ధితో వాటిని సమగ్రంగా పరిశీలించవలసి ఉన్నది.

"నేనిం కలిగి పరీక్ష నెదుర్కోవలసి ఉన్నది. భారత పాక్ సంఘర్షణ తీవ్రతరం కాకుండా నివారించడానికి ఎంతో నైపుణ్యం బుద్ధిమాన్యత అవసరమవుతాయి.

"నేను ఆశాభావంతో వెడుతున్నాను. శాంతి చర్చలను ఈ చర్చలు పటిష్టం చేయడానికోసమే వాటికి పేరుపేరిలేదు" అని శ్రీ శాస్త్రి అన్నారు.

తాష్కెంట్‌లో అయూబ్

తాష్కెంట్, జనవరి 3 : భారత—పాక్ అధినాయక సమావేశంలో పాల్గొనే నిమిత్తం పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ నేడిక్కడికి వచ్చారు.

అక్టోబర్ నుంచీ కొత్త రైల్వేమండలం

అమలు

ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 3—కొత్త రైల్వే మండలం అక్టోబరునుంచి అమలులోకి వస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆంధ్ర పత్రిక ప్రతినిధికి తెలియజేశారు.

ఫిబ్రవరి 1 నుంచీ హైదరాబాద్, విశాఖలో రేషనింగ్ అమలులోకి వస్తుందన్నారు.

ఫిబ్రవరి 12 వ తేదీన శ్రీశైలం ప్రాజెక్టు కాఫర్ డామ్ పరిశీలిస్తానని ఆ రాత్రి తిరిగి రాజధానికి వస్తానని ఆయన చెప్పారు.

పచ్చి ప్రణాళికలోనే 5వ ఉక్కు ఫ్యాక్టరీ

వెంటనే నిర్ణయం జరుగకపోతే దేశానికి నష్టం కలుగుతుందని సంజీవరెడ్డి హెచ్చరిక

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 3:

విశాఖపట్టణంలో ఐదవ ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పే విషయంలో భారత ప్రధాని మంత్రి స్పష్టమైన వాగ్దానం చేశారని, అంతకుమించి చెప్పగలిగింది ఏమీ ఉండబోదని కేంద్ర ప్రభుత్వ ఉక్కు, గనుల శాఖమంత్రి డా. నీలం సంజీవరెడ్డి ఈ వేళ లేక్ ప్యూ అతిథి గృహంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, చెప్పారు.

శ్రీ సంజీవరెడ్డి తనవేళ ఢిల్లీనుంచి విమానంలో వచ్చారు. ఈ రాత్రి ముఖ్యమంత్రి ప్రభృతులతో వారు రాయబీనగర్‌లో విందుకు వెళుతున్నారు. శ్రీ సంజీవరెడ్డిని లోక్‌సభ అతిథిగృహంలో మంత్రులు, అధికారులు, అనధికారులు పలువురు దర్శించారు.

శ్రీ సంజీవరెడ్డిని ఉక్కుకర్మాగారం విషయమై అడుగగా, దేశం అభివృద్ధిపొంది సంపన్నవంతం కావాలంటే ఒక్క బదవ ఉక్కు కర్మాగారమేకాక, అరడజను కర్మాగారాల విషయమై ఇప్పటినుంచి కార్యక్రమం ఏర్పాటు చేసుకోవలసి ఉంటుందని, ఒకదానివెంట మరొకటి రావలసి ఉన్నాయని చెప్పారు.

నాలుగవ పంచవర్ష ప్రణాళికలో ఏర్పాటు చేసే బదవ కర్మాగారం విషయమై త్వరలో నిర్ణయం చెయ్యకపోతే దేశానికి నష్టం రాగలదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. ఈ విషయమై ప్రధానమంత్రి స్పష్టమైన వాగ్దానం చేశారుగనుక ఇందుగూర్చి ఇంక చెప్పడానికి ఏమీలేదని అన్నారు.

ఈ విషయమై అర్థికమంత్రి, ప్రణాళికా సంఘం మధ్య ఈనెల 15—20 లేదీలలో సమాలోచనలు జరుగవలసి ఉన్నదనీ, ఆర్థిక మంత్రి రాజీనామాఇచ్చి, కొత్త అర్థికమంత్రి వచ్చినందున వారికి కొంత వ్యవధి ఇవ్వడానికి ఈ సమావేశం ఇప్పటికి వాయిదా పడిందనీ అన్నారు.

బైలదిల్లలోవుండే ఇనుప ఖనిజాన్నిగూర్చి అడుగగా అనేకచోట్ల దర్యాప్తు జరుగుతోందనీ, బైలదిల్లలో దొరికే ఖనిజంలో 65—68 శాతం ఇనుము ఉంటుందని రష్యన్ ప్రతినిధులు చెప్పారనీ మంత్రి తెల్పారు.

గుంటూరుజిల్లాలోని అగ్నిగుండాలలో రాగి ఖనిజంగూర్చి పరిశోధనలు జరుగుతున్నవనీ అక్కడ రాగిఖనిజం దొరుకుతున్నదనీ, ఆ విషయంలో ఇంకా పరిశోధనలు జరుగుతున్నవనీ చెప్పారు.

మద్రాసు, జనవరి 3—మూడురోజుల పాటు హైదరాబాద్, మద్రాసు జట్ల మధ్య జరిగిన దక్షిణ మండలం రంజీ ట్రాఫీ క్రికెట్ పోటీ నేడు డ్రా అయింది.

తుదిస్కోరు వివరాలు :

హైదరాబాద్ : 306 పరుగులు, 3 వికెట్లకు 19 పరుగులు డిక్లేర్.

మద్రాసు : 183 పరుగులు, ఎనిమిది వికెట్లకు 74 పరుగులు.

ఉపాధ్యక్ష పదవీ కాలం పెంపుదల

రాష్ట్రప్రభుత్వం ఆలోచన : శ్రీ ఒబిరామిరెడ్డి వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 3 :విశ్వవిద్యాలయాలకు సూచనలిచ్చే నిబంధనను రద్దుచేయాలనీ, ఉపాధ్యక్ష పదవీకాలం అయిదేళ్లు ఉండితీరాలనీ, విశ్వవిద్యాలయాల విద్యార్థుల సంఘం, కేంద్రప్రభుత్వం పట్టుదలగా ఉన్నదనీ, రాష్ట్ర ప్రభుత్వం ఆ విషయం ఆలోచిస్తున్నదని, చెప్పారనీ, రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి ఈ వేళ పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

ఇవాళ సచివాలయంలో ఈ సందర్భంలో జరిగిన సమాలోచనలో విద్యామంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి, శ్రీ పి.వి. నరసింహారావు, విద్యాశాఖ కార్యదర్శి శ్రీ భగవాన్‌దాస్, న్యాయశాఖ కార్యదర్శి, శ్రీ డి. సూర్యనారాయణస్వామి, కేంద్రప్రభుత్వ విద్యాశాఖ ఉపమంత్రి కార్యదర్శి శ్రీ చండీమణి, విశ్వవిద్యాలయాల సంఘ కార్యదర్శి శ్రీ బి.ఎస్. జోషి ప్రభృతులు పాల్గొన్నారు.

యూనివర్శిటీ సవరణ చట్టం బిల్లుపై పునః పరిశీలన

కేంద్రంలో జరిపిన చర్చలలో రాష్ట్రప్రతినిధుల సూచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 3—ఆంధ్ర, వెంకటేశ్వర, ఉస్మానియా విశ్వవిద్యాలయాల సవరణ బిల్లుపై నేడు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, కేంద్ర విద్యాశాఖ ప్రతినిధులు, యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్ ప్రతినిధుల మధ్య మధురాలు మూడుగంటలపాటు అభిప్రాయాలు లేకుండా చర్చలు జరిగాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున విద్యామంత్రి శ్రీ బలరామిరెడ్డి, న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. భగవాన్‌దాస్, న్యాయశాఖ కార్యదర్శి శ్రీ సూర్యనారాయణస్వామి, విద్యాశాఖ డైరెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్, ఉన్నత విద్యాశాఖ డైరెక్టరు శ్రీ బుర్లెయ్య పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయాల సవరణ చట్టంలోని 'ఇనికి వివరణ' అనే నిబంధనపై వచ్చిన విమర్శల దృష్ట్యా ఈ విషయాన్ని తాము మరల పరిశీలించగలమని రాష్ట్ర ప్రభుత్వం తరపున చెప్పినట్లు తెలుస్తున్నది.

కేంద్ర విద్యాశాఖ అదనపు కార్యదర్శి శ్రీ చంద్రమణి, యూనివర్శిటీ గ్రాంట్స్ సంఘం కార్యదర్శి శ్రీ డి. ఎస్. జోషి తదితరులు అధికారులు ఈ చర్చలలో పాల్గొన్నారు.

సవరణ చట్టంలోని నిబంధనల వారీగా ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఉత్పత్తులు జారీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం యిస్తున్న అధికరణ ప్రధానమైన చర్చ జరిగినట్లు తెలుస్తున్నది.

మూల చట్టంలోనే దీనికి అవకాశం కల్పించే అధికరణ వుండటం చేత కొత్తగా మరొక దానిని చేర్చవలసిన అగత్యంలేదని కేంద్ర విద్యాశాఖ తరపున తెలియజేయబడింది.

వ్యవసాయ కూలీల కనీస వేతనాలు

కేంద్రం సూచనకు రాష్ట్రాల సమ్మతి: శ్రీ సంజీవయ్య వెల్లడి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 3 : దేశములో మారిన పరిస్థితులదృష్ట్యా, ధరలు హెచ్చిన పరిస్థితులలో, వివిధ రాష్ట్రాలలో వ్యవసాయ కూలీలకు ఏర్పాటు చేసిన కనీస వేతనాలు పెంచాలని కేంద్రప్రభుత్వం సూచించినదని,రాష్ట్ర ప్రభుత్వాలు పెంచడానికీ, మార్పుచేయడానికీ అంగీకరించాయని, కేంద్ర కార్మికశాఖామంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఇవాళ ఆంధ్ర పత్రికప్రతినిధికి తెలియజేశారు.

శ్రీ సంజీవయ్య ఇవాళ ఢిల్లీనుంచి విమానంలో హైదరాబాద్ వచ్చారు. ఆయన ఇవాళ రాత్రి విజయవాడ వెళుతున్నారు.

కొన్నిచోట్లలో తాము పర్యటించి చాలా రోజులైందని, అక్కడివారి అభ్యర్థనముపై కొద్దిరోజులపాటు అక్కడ పర్యటించి, వారి కష్టసుఖాలు తెలుసుకోదలుచుకున్నామని శ్రీ సంజీవయ్య చెప్పారు. దేశములో ఏర్పడిన అత్యవసరపరిస్థితిదృష్ట్యా, కార్మికులు చూపిన దేశభక్తి ప్రశంసనీయమనీ, యజమానులు కార్మికులు కంటే దేశంలో ఉత్పత్తిని పెంచడానికి తమ రాజీపడక్తిని వినియోగించవలసి వుందని చెప్పారు.

ప్రధానికి విశ్వాసం లేనందు నేరాజీనామా

- యి. యి. కె. ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 3 :

ప్రధాని మంత్రి, ఆర్థిక మంత్రికి మధ్యఉండే సంబంధం ప్రత్యేక లక్షణం కలిగి వున్నదనీ, అది సంపూర్ణ పరస్పర విశ్వాసంపై ఆధారపడి ఉండాలని కేంద్రమాజీ ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడిక్కడ ప్రకటించారు.

ఈ విశ్వాసం లోపించినపై ఉండాలనీ, మరొకరి ఆమోదముపై ఆధారపడి వుండరాదని ఆయన అన్నారు.

ప్రధానికి తనపై విశ్వాసం లేనందువల్లనే తాము రాజీనామా చేశామని శ్రీ టి. టి. కె వివరించారు.

కేంద్ర ఆర్థికమంత్రి పదవికి తాము రాజీనామా చేయటానికి దారితీసిన కారణాలపై ప్రకటనచేస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

తనపై ఆరోపణంతో పార్లమెంటులోని కొందరు ప్రతిపక్ష సభ్యులు రాష్ట్రపతికి సమర్పించిన విజ్ఞప్తిపత్రాన్ని ప్రస్తావిస్తూ, అట్టి ఆరోపణలవల్ల మనలో ఆసక్తిత్వం సమాజంగానే ఏర్పడుతుందని ఆయన అన్నారు. 'ఏ మంత్రి అయినాసరే, అందులో ఆర్థిక, మంత్రి అట్టి అనుమానాలు నివృత్తి కాకుండా వుండగా తన విధులను నిర్వహించజాలరు. అట్టి పరిస్థితిలో తన విధులను నిర్వహించలేనికైతే యితరైనా యత్నిస్తే, వారు తమ విధి నిర్వహణలో విఫలం కావటమే అవుతుంది. అందువేనే ఈ విషయంపై నిర్ణయం గైకొనటంలో జాప్యం జరుగరాదనే నేను పట్టు పట్టాను" అని ఆయన అన్నారు.

ఈ విషయంపై ప్రధాని శ్రీ శాస్త్రికి, తనకూ మధ్య జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలను ఆయన ప్రకటించారు.

"ఇట్టి వ్యవహారంలో దర్యాప్తుకు ఆదేశించకపోతే దోషం వున్నదా లేదా అని స్థూలంగా నిర్ణయం గైకొనడంలో ప్రధాన మంత్రి పూర్తిగా బాధ్యతవహించజాలనప్పుడు, ఆ విషయంపై పార్లమెంటుకు, ప్రజలకు సమర్పించాలనికై స్వతంత్ర ప్రతిపత్తికల విచక్షణకల్గిన మరో వ్యక్తి అభిప్రాయం తెలుసుకోవటం అవసరమైనప్పుడు మంత్రివర్గ వ్యవస్థ నిర్వహణ కష్టసాధ్యం కాగలదనే భావిస్తాను.

"తన పరిశీలనలోవున్న సమాచారాల ఆధారంగా ప్రవర్తన అనుచితం కాదని ఆయన స్వయంగా అభిప్రాయపడితే, తగినంత విశ్వాసం కల్గిన కేబినేటు మంత్రి ఆయనా కష్టసుఖాలను ఎదుర్కొనకల్గుతారు. గత రెండు మాసాల రోజులలోనూ చెప్పిన చెప్పని వ్యాపారాలు యిచ్చిన పత్రికా ప్రకటనలవల్ల విదిత మైనది.

తాను ప్రభుత్వం నుంచి వైదొలగితే తమ కెంతో లాభం చేకూరగలదని కొందరు వ్యాపకస్తులు బాహాటంగానే ప్రచారంచేస్తూ వచ్చారని ఆయన అన్నారు.

తాను, తన మంత్రిత్వ శాఖ అమలుజరుపుతున్న విధానాలు, ప్రయత్నాలు తాత్కాలికంగా కనిపించాయనీ, సమస్త బాధ్యతాస్థానం ఉన్నదనీ వ్యాపారులు ప్రకటించేవారు.

తమ ఆదేశం ఈ అర్థికమంత్రి పదవిని నిర్వహించాలేవారు, పదవులలో కొనసాగటం "అర్థికశక్తిలో అభివృద్ధిని చేకూర్చుకొనే అల్పసంఖ్యాక వర్గం దృష్టాంతాలపై ఆధారపడబోదని" అనుకున్నట్లు శ్రీ కృష్ణమాచారి పేర్కొన్నారు.

తనపై వచ్చిన ఆరోపణంపై స్వతంత్ర న్యాయాధికారిని సంప్రదించకుండానే ఒక నిర్ణయంతీసుకోటం కష్టమేమీకాదని మాజీ ఆర్థికమంత్రి తమ సమాధానాలలో ప్రధానికి తెలియజేశారు.నెలరోజులదాటిన పలుకుబడి గలవారిపై చట్టబద్ధంగా చర్య తీసుకొనే విధంగా కేంద్రమంత్రి అయినా కష్టసుఖాలను ఎదుర్కొనకల్గుతారు. గత రెండు మాసాల రోజులలోనూ చెప్పిన చెప్పని వ్యాపారాలు యిచ్చిన పత్రికా ప్రకటనల వలన వారికి తామాశాతామా చేయటం ఎంత సంతోషంగా ఉన్నదో నేడు అర్థమవుతున్నదని శ్రీ కృష్ణమాచారి అన్నారు.

"నేను పదవిలో లేకపోతే తాము పదవి దొరుకుతుందనుకున్నవారు కొందరు వ్యాపారస్తులు చెబుతున్నారు. కాని ప్రభుత్వ విధానాలు నా ఒక్కడినే అని మమ్మల్ని బాధ్యతలనుంచి రూపాంతరిచేసి నేనే మాత్రమే పాలు పడలని అందరూ అనుకుంటున్నారు అని శ్రీ సంజీవయ్య అన్నారు.

పత్రికా రచయితల వేతన సంఘం

సంజీవయ్య ప్రకటన

హైదరాబాద్, జనవరి 3—పత్రికా రచయితల వేతనాల నిర్ణయ సంఘం విధి కేంద్రంలో జరుగవలసివున్న కార్యక్రమం పూర్తి చేసినదనీ, వారి సిఫారసులు త్వరలోనే సమర్పించబడగలవని తాము అనుకున్నామని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య నేడు అన్నారు.

ఢిల్లీనుండి ఇవాళే వచ్చిన వెంటనే అయన పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ అత్యధిక పరిస్థితి దృష్ట్యా తమ సంత్రిత్వశాఖ అనేక పథకాలను చేపట్టలేక పోయిందని అన్నారు.

చైనా పాకిస్తాన్ యుద్ధాలకు సంబంధించి ఒక వేలు జరిగింది. కుంటుపడ నిదేదాలు నిన్నటివి చేశ క్షేమానికే పాటు పడలని అందరూ అనుకుంటిమి అని వారు మరిచిపోతున్నారు" అని ఆయన అన్నారు.

పశ్చిమ ప్రాంతంలో తుఫాను: వైర్ లెస్ సంబంధాల విచ్ఛిత్తి

హైదరాబాద్, జనవరి 3:

బంగాళాఖాతంలోఏర్పడిన వాయుగుండంఉధృతంగా సంభవించిన తుఫానువల్ల హైదరాబాద్, రాష్ట్రంలోని కోస్తా జిల్లాలకు అంటే విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణాజిల్లాలకు, మధ్య వైర్ లెస్ సంబంధాలు తెగిపోయినవని ఇక్కడి వాతావరణ పరిశోధక కార్యాలయంవారు నేడు ప్రకటించారు.

తుఫాను విశాఖపట్నం సమీపంలో ఆంధ్రతీరాన్ని దాటి రాష్ట్రంలోని ఉత్తరజిల్లాలకు వ్యాపించింది.వచ్చే 24 గంటలలో అక్కడ చాలా భారీవర్షాలు కురియగలవని హెచ్చరిక చేశారు. నిన్న ఏమీ జరుగలేదు.

లంకలో విదేశ వాణిజ్యం

ప్రతిష్టంభన

కొలంబో, జనవరి 3 : సింహళంలో వారంరోజుల సెలవుదినాన్ని అదివారంనుంచి మరొక రోజుకు మార్చివేశారు. మొట్టమొదటిసారిగా నిన్నటి ఆదివారంనాడు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రయివేట్ సంస్థలు పనిచేశాయి. అయితే విదేశవాణిజ్యం లావాదేవీలుమాత్రం నిన్న ఏమీ జరుగలేదు.

పత్రికా ప్రకటనలు

ఆర్థికమంత్రి పదవికి రాజీనామా

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 3—ఆంధ్ర, వెంకటేశ్వర, ఉస్మానియా విశ్వవిద్యాలయాల సవరణ బిల్లుపై నేడు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, కేంద్ర విద్యాశాఖ ప్రతినిధులు,యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్ ప్రతినిధుల మధ్య మధురాలు మూడుగంటలపాటు అభిప్రాయాలు లేకుండా చర్చలు జరిగాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున విద్యామంత్రి శ్రీ బలరామిరెడ్డి, న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. భగవాన్‌దాస్, న్యాయశాఖ కార్యదర్శి శ్రీ సూర్యనారాయణస్వామి, విద్యాశాఖ డైరెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్, ఉన్నత విద్యాశాఖ డైరెక్టరు శ్రీ బుర్లెయ్య పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయాల సవరణ చట్టంలోని 'ఇనికి వివరణ' అనే నిబంధనపై వచ్చిన విమర్శల దృష్ట్యా ఈ విషయాన్ని తాము మరల పరిశీలించగలమని రాష్ట్ర ప్రభుత్వం తరపున చెప్పినట్లు తెలుస్తున్నది.

కేంద్ర విద్యాశాఖ అదనపు కార్యదర్శి శ్రీ చంద్రమణి, యూనివర్శిటీ గ్రాంట్స్ సంఘం కార్యదర్శి శ్రీ డి. ఎస్. జోషి తదితరులు అధికారులు ఈ చర్చలలో పాల్గొన్నారు.

సవరణ చట్టంలోని నిబంధనల వారీగా ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఉత్పత్తులు జారీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం యిస్తున్న అధికరణ ప్రధానమైన చర్చ జరిగినట్లు తెలుస్తున్నది.

మూల చట్టంలోనే దీనికి అవకాశం కల్పించే అధికరణ వుండటం చేత కొత్తగా మరొక దానిని చేర్చవలసిన అగత్యంలేదని కేంద్ర విద్యాశాఖ తరపున తెలియజేయబడింది.

జిల్లా పరిషత్, కర్నూలు

కావలెను

కర్నూలుజిల్లాలోని గవర్నమెంటు మరియు, జిల్లా పరిషత్‌నందు గల ఈ క్రింది ఉద్యోగములకు విన్నపములు కోరబడుచున్నవి. తేది 22-1-1966 న కాని లేక అంతకుముందుగాని సెక్రటరీ, జిల్లా పరిషత్, కర్నూలు వారికి చేరునట్లు, తగిన అర్హతలుగల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులు సాదా కాగితముపైన వ్రాయవలెను. అందులో ఈ క్రింది వివరములు ఉండవలెను.

1. దరఖాస్తుదారుని పూర్తి పేరు.
2. తండ్రి పేరు.
3. ప్రస్తుతపు అడ్రసు.
4. జాయమైన అడ్రసు.
5. పుట్టిన తేది మరియు స్థలము.
6. విద్యార్హతలు మరియు సాంకేతికార్హతలు.
7. గడచిన ఐదు యేండ్లలో ఒక యేడాదియందే నిర్వహించు కాలము అభ్యర్థి నిరుద్యోగియా అగు.
8. లోగడ చేసియున్న ఉద్యోగములు, అనుభవముల వివరములు—వున్న యెడల.
9. అభ్యర్థి షెడ్యూల్డు కులము లేక షెడ్యూల్డు తెగకు చెందినవారా? (అభ్యర్థులిచ్చు సర్టిఫికేటు బట్టి నిర్ణయించును.)
10. వీరు రాష్ట్రీయులేనా? (వెలాసు నెం. మరియు తేది లేక విస్టల్ ఆర్డర్ నెం.)
11. దరఖాస్తు చేసిన ఉద్యోగము పేరు.

దరఖాస్తులతో, గజిటెడ్ ఆఫీసరుచేత సంతకం చేయించబడిన విద్యార్హత సర్టిఫికేటులు, యోగ్యతా సర్టిఫికేటులు, మరియు కూడు అయినట్లు, మెమోరాండమును కాపీలన్నియు జతపరుపవలెను. ఒరిజినల్ సర్టిఫికేటులు పంపకూడదు. షెడ్యూల్డు కులములు మరియు షెడ్యూల్డు తెగలకు చెందిన అభ్యర్థులు తప్ప ఇతర అభ్యర్థులందరు ప్రభుత్వ జి.ఓ.లలోగాని లేక కర్నూలుజిల్లా స్టేట్‌బ్యాంకులోగాని, "కర్నూలుజిల్లా పరిషత్ బ్రాంచి ఫండ్సుకు" దరఖాస్తు ఫీజు క్రింద రు. 5/- చెల్లించవలెను. కర్నూలు జిల్లాపరిషత్, సెక్రటరీ పేర సంపబడు ఇండియన్ పోస్టల్ ఆర్డర్లు కూడా ఫీజు చెల్లింపు క్రింద అంగీకరింపబడును. ఇట్టి చెల్లింపులకు విడర్యనములు దరఖాస్తులతో తప్పకుండా జత పరచి పంపవలెను. మరియు వారు ద్వారాకాని, పోస్టేజి స్టాంపుల ద్వారాకాని లేక మరి యే యితర రూపములోకాని ఫీజు చెల్లింపబడిన యెడల అంగీకరింపబడదు. షెడ్యూల్డు కులములు లేక షెడ్యూల్డు తెగలకు చెందిన అభ్యర్థులు ఫీజు చెల్లింపవలసిరారు. ఇట్టి అభ్యర్థులు తమ దరఖాస్తుతో తమవి కులానికాని తండ్రి పొందిన కులము తెలియజేయు సర్టిఫికేటును జతపరిచి పంపుకొనవలెను. పైన కోరిన సర్టిఫికేట్లు మరియు షెడ్యూలు నియమాలు లభ్యమయు దరఖాస్తులతో పంపుకొనవలెను. అట్లు పంపని దరఖాస్తులు ఇంటర్వ్యూలకు గమనించుకోబడవు.

గమనిక: (1) అమరమైన అర్హతలు లేని అభ్యర్థులు దరఖాస్తులు పంపనక్కరలేదు.

(2) తేది 1—7—1966 నాటికి దరఖాస్తుదారుండరు 18 యేండ్లు నిండిన వయస్సు గలిగియుంటూ ఆ యా ఉద్యోగముల కెదురుగా తెలిపిన గరిష్ఠ వయో పరిమితి దాటి యుండకూడదు.

(3) అర్హతగల అభ్యర్థులు పిలువబడినపుడు తమ స్వంత ఖర్చులతో కర్నూలు జిల్లాపరిషత్ ఆఫీసునందు డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ ఎదుట ఇంటర్వ్యూకు హాజరగుటకు సిద్ధముగా నుండవలెను.

(4) షెడ్యూల్డు కులములు, మరియు షెడ్యూల్డు తెగలకు చెందిన అభ్యర్థుల వయస్సు యొక్క గరిష్ఠ పరిమితి 1 నుండి 10 వరకు గల నెంబర్ల ఉద్యోగములకు మాత్రమే అయిదు యేండ్ల వరకు పొడిగింపబడును.

(5) క్రింద చూపిన ఉద్యోగములలో ఎన్నికైనప్పటికి తాత్కాలికముగా పని చేయుచున్న అభ్యర్థులందరు కూడా ఈ ప్రకటన ప్రకారము దరఖాస్తు చేయవలెను.

(6) 1964 జూన్‌లో జారీ చేయబడిన ప్రకటన నమునించి సెకండరీ గ్రేడు ఉపాధ్యాయుల ఉద్యోగముల కొరకు ఇప్పటికే దరఖాస్తు చేసియున్న అభ్యర్థులు ఇప్పుడు మరల దరఖాస్తు చేయనక్కరలేదు.

పరుసు నెం. (1)	ఉద్యోగ వర్గ వివరములు (2)	ఖాళీల సంఖ్య (3)	అర్హతలు (4)	వయోపరిమితి (5)	జీతము స్కేలు. (6)
1.	లోయర్ డివిజన్ గుమాస్తాలు	22	యూనివర్శిటీలోనున్న అర్హతతో ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్ష కావలెను. లేక దానికి సమానమైన అర్హత.	18 నిండ్లకు పైన 30 యేండ్లకు లోపు	రు. 80—4—100-5-150
2.	లోయర్ డివిజన్ గుమాస్తాలు (సీడ్ స్టోర్స్)	6	—డిటో— (సెక్యూరిటీ కట్టవలెను)	—డిటో—	—డిటో—
3.	టైపిస్టులు	7	—డిటో— మరియు హైయ్యర్‌గ్రేడ్ టైపురైటింగ్ పరీక్ష కావలెను.	—డిటో—	—డిటో—
4.	టైపిస్టు (తెలుగు)	1	—డిటో— (తెలుగు)	—డిటో—	—డిటో—
5.	జీప్ డ్రైవరు	1	తగిన అధికారినుండి మోటారుబండ్ల లోటుకు పొందిన ప్రస్తుతపు లైసెన్సు ఉండవలెను. మరియు రెండు యేండ్లకు తక్కువగాని కాలము మోటారుబండ్ల నడుపుచుండిన అనుభవము.	—డిటో—	70—2—100
6.	శిక్షణలోనున్న టైపిస్టులు	1	ఎస్.ఎస్.ఎల్.సి. పూర్తిచేసి యుండవలెను	—డిటో—	—డిటో—
7.	క్లర్కులు టైపిస్టులు	2	మూడవ ఫారము పరీక్ష కావలెను.	—డిటో—	60—2—80.
8.	పబ్లిక్ హెల్త్‌వర్కర్లు	40	యూనివర్శిటీ కోర్సులు అర్హతతో ఎస్.ఎస్.ఎల్.సి. కాని లేక దానికి సమానమైన పరీక్షకాని కావలెను. లేక రూరల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు నందు గ్రామ సేవకగా పనిచేసి యుండవలెను	—డిటో—	80—4—100 5—120.
9.	రూరల్ మెడికల్ (ప్రాక్టిషనర్లు)	3	ఆయుర్వేద బోర్డునందు రిజిష్టరైన 'బి' క్లాస్ సర్టిఫికేట్ గలవారు.	వయోపరిమితి లేదు.	వేతనము రు. 120 ఫిక్సెడ్ సర్టిఫికేట్.
10.	ఎల్.ఎస్.ఎస్. డిస్పెన్సరీలోను పి.హెచ్.సెంటర్లలోను కాంపౌండర్లు	2	కాంపౌండర్ల ట్రెయినింగ్ పరీక్ష కావలెను.	18 యేండ్లకుపైన 25 యేండ్లకు లోపు	80—4—100—5—150.
11.	ఎల్.టి. అసిస్టెంట్లు (తెక్కలి)	50 పురుషులు 6 స్త్రీలు	సబ్జక్టులో బి.ఓ. లేక బి.ఎస్.సి. డిగ్రీ మరియు బి.ఎడ్.	18 యేండ్లకు పైన 55 యేండ్లకు వరకు.	130—5—155—7½—200—10—250.
12.	ఎల్.టి. అసిస్టెంట్లు (పైన్సు)	50 పురుషులు 4 స్త్రీలు			
13.	ఎల్.టి. అసిస్టెంట్లు (సోషియల్)	10 పురుషులు 4 స్త్రీలు			
14.	ఎల్.టి. అసిస్టెంట్లు (ఉర్దూ—పైన్సు)	2			
15.	ఎల్.టి. అసిస్టెంట్లు (ఉర్దూ—తెక్కలి)	2			
16.	డ్రాయింగు మాస్టర్లు	80 పురుషులు 8 స్త్రీలు	ఎస్.ఎస్.ఎల్.సి. మరియు గ్రీన్ బోర్డ్ అభిరుచి లైన్ మరియు మోడల్ డ్రాయింగునందు హైయర్ గ్రేడ్‌తో డ్రాయింగునందు హైయర్ గ్రేడ్ టి.టి.సి. ఉండవలెను.	—డిటో—	80—4—100—5—150.
17.	పీరింగ్ ఇన్‌స్ట్రక్టర్లు గ్రేడ—II.	14	(1) III ఫారం లేక VIII వ స్టాండర్డు పరీక్ష కావలెను. (2) చేతియందు లోయర్ గ్రేడు మరియు చేతివనులలో లోయర్ గ్రేడు టి.టి.సి.	—డిటో—	—డిటో—
18.	మాన్యువల్ ట్రెయినింగ్ ఇన్‌స్ట్రక్టర్లు (కాయ్యపని) గ్రేడ—II.	44	(1) VIII క్లాసులోగాని IIIవ ఫారంపరీక్ష కావలెను. (2) లోయర్ గ్రేడ్ మాన్యువల్ ట్రెయినింగ్ సర్టిఫికేటుతో కొయ్యపనియందు లోయర్ గ్రేడ్ టి.టి.సి.	—డిటో—	—డిటో—
19.	మ్యూజిక్ టీచర్లు	5 పురుషులు 4 స్త్రీలు	(1) ఎస్.ఎస్.ఎల్.సి. పూర్తి చేయవలెను. (2) ఇండియన్ మ్యూజిక్‌నందు హైయర్ గ్రేడ్ సర్టిఫికేటు మరియు సంగీతములో హైయర్ గ్రేడ్ టి.టి.సి.	—డిటో—	—డిటో—
20.	టెయిలరింగ్ ఇన్‌స్ట్రక్టర్లు	7 స్త్రీలు	(1) ఎస్.ఎస్.ఎల్.సి. పూర్తి చేయవలెను. (2) టెయిలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీలో హైయర్ గ్రేడ్ మరియు పైపనులలో హైయర్ గ్రేడ్ టి.టి.సి.	—డిటో—	—డిటో—
21.	అగ్రికల్చర్ ఇన్‌స్ట్రక్టర్లు	1	బి.ఎస్.సి. అగ్రికల్చర్ పరీక్ష కావలెను.	—డిటో—	200—10—250-15-400
22.	తెలుగు పండితులు గ్రేడ—II.	150 పురుషులు 10 స్త్రీలు	(ఎ) భాషాప్రవీణ లేక విద్వాన్ లేక బి.ఓ.ఎల్. (బి) పై అర్హతలతో కూడా పండిట్ ట్రెయినింగ్ అర్హతలు.	—డిటో— —డిటో—	100—5—135 100—5—150
23.	హిందీ పండితులు గ్రేడ—II.	25	(ఎ) హిందీ విద్వాన్ లేక బి.ఓ.ఎల్. దక్షిణభారత హిందీప్రచారసభవారి హిందీ, రాష్ట్ర భాష, విశారద లేక హైదరాబాద్ హిందీ ప్రచార సభవారి భూషణ్. (బి) పై అర్హతలతోటి పండిట్ ట్రెయినింగ్ అర్హతలు.	—డిటో— —డిటో—	100—5—135 100—5—150.
24.	కన్నడ పండిట్ గ్రేడ—I.	1	భాషా ప్రవీణ లేక విద్వాన్ లేక బి.ఓ.ఎల్. మరియు పండిట్ క్రెయినింగ్ లేక సెకండరీ గ్రేడు లేక హైయర్ గ్రేడు ట్రెయినింగ్ అర్హతలు.	—డిటో—	130—5—155—7½—200—10—250.
25.	కన్నడ పండితులు గ్రేడు—II.	4	—డిటో— (2) —డిటో— ట్రెయినింగ్ కానివారికి	—డిటో— —డిటో—	100—5—150. 100—5—135
26.	ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు గ్రేడ—I.	25 పురుషులు 8 స్త్రీలు	ఇంటర్మీడియట్ లేక పి.యు.సి. లేక సెకండరీ గ్రేడ్ మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్‌నందు హైయర్ (గ్రేడ్ సర్టిఫికేటు పొందియుండవలెను.	—డిటో—	110—4—130—5—150—7½—180.
27.	ఇన్‌స్ట్రక్టర్ ఫిట్టర్	1	మూడవ ఫారము పరీక్ష కావలెను. మరియు పాలిటెక్నిక్‌నందుగాని ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్‌నందుగాని సర్టిఫికేట్ కోర్సు పూర్తి చేసి యుండవలెను.	—డిటో—	80—4—100—5—135.
28.	సెకండరీ గ్రేడ్ టీచర్లు	150 (తెలుగు) 10 (ఉర్దూ)	(1) ఎస్.ఎస్.ఎల్.సి. (2) సీనియర్ టెనిక్ లేక సెకండరీ గ్రేడ్ ట్రెయినింగ్ పరీక్ష కావలెను.	—డిటో—	80—4—100 5—150.
29.	ఎలిమెంటరీ గ్రేడ్ టీచర్లు (హైయర్ గ్రేడ్)	120 (తెలుగు) 2 (ఉర్దూ)	హైయర్ గ్రేడ్ లేక జూనియర్ టెనిక్ ట్రెయినింగ్ పరీక్ష కావలెను.	—డిటో—	65—2—95
30.	ఎలిమెంటరీ గ్రేడ్ టీచర్లు (హైయర్ గ్రేడ్)	3 (కన్నడ)	—డిటో—	—డిటో—	—డిటో—

కర్నూలు,
28-12-65.

సెక్రటరీ.
జిల్లా పరిషత్, కర్నూలు.

నిస్సందేహంగా కాశ్మీర్ భారత్ భూభాగమే

లార్డు ఫెన్నర్ బ్రాక్వే అభిప్రాయం

మద్రాసు, జనవరి 1: కాశ్మీరు భారత భూభాగమనటానికి ఎట్టిదాంటి సందేహమూ తావులేదనీ, కాశ్మీరు విషయంలో భారతదేశ యొక్క విదేశ అధికారంలో సంశయం ఏమీ వుండనక్కరలేదనీ బ్రిటిష్ కార్మిక నాయకుడు లార్డు ఫెన్నర్ బ్రాక్వే విన్న భ్యర్థన వెల్లడించారు. కాశ్మీరు సమస్య విషయ పరిశీలనలోనే పరిష్కారమైపోయిందనీ, న్యాయశాస్త్రపరమైన తలుగులోడులకు ఇప్పుడు ఆస్కారం లేదనీ శ్రీ బ్రాక్వే అన్నారు.

అయితే కాశ్మీరుసమస్య శాశ్వతంగా పరిష్కారం కావాలంటే భారతదేశం కాశ్మీరు ప్రజల సహకారమును సంపాదించవలసివుంటుందని అయన అన్నారు.

ఇటీవలి భారత్—పాకిస్తాన్ సంఘర్షణ గూర్చి ప్రస్తావించి దురాక్రమణ బాధ్యతను పాకిస్తాన్‌పై ఉంచక తప్పదనీ, కాశ్మీరులోకి చొరబడుటం ప్రవేశానికి పాకిస్తాన్ ప్రభుత్వం సిద్ధపడి దురాక్రమణక్రింద్రకు రాగలదనీ, దురాక్రమణను ఎదుర్కొనుటకు సైనికపరంగా అంతర్భాగంగా భారత్ పరిపుష్టి దాట వలసివచ్చినట్లు ఇక్కడికి వచ్చిన అనంతరం తనకు విశ్వాసం కలిగిందనీ లార్డు బ్రాక్వే అన్నారు.

భారతదేశ విజయవిధానమును కూడా బ్రాక్వే అభినందించారు.

డాక్టర్ సి. పి. రామస్వామి అయ్యర్ సభకు అధ్యక్షత వహించి, భారతీయ వ్యవహారాలపట్ల శ్రీ బ్రాక్వే అనక్తిని ఉటంకించి, వివిధ దేశాల ప్రజానాయకుల మధ్య పరస్పర సంబంధం పుడుటం అవసరమని అన్నారు. ప్రపంచ శాంతికోసం సమన్వయకృషి అవసరాన్ని అయన ఉద్ఘాటించారు.

శ్రీ ఎస్. నారాయణస్వామి పండిత సమర్పణ చేశారు.

—:o:—

భారత్ - పాక్ చర్చలకు ముందునిర్బంధసంధి

శ్రీ ఉపాధ్యాయ సూచన

ఎర్నాకులం, జనవరి 2—ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌ల మధ్య చర్చలు ప్రారంభం కావడానికి ముందు కొన్ని షరతులు నెరవేరవలసి వున్నదని జనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాల్ ఉపాధ్యాయ నిన్న ఇక్కడ అన్నారు.

శ్రీ ఉపాధ్యాయ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, పాకిస్తాన్ దురాక్రమణకు స్వస్తి చెప్పి, భారత్‌తో నిర్బంధ సంధి కుదుర్చుకోవాలన్నారు. ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు చైనా విస్తరణ సవ ప్రతిఘటించడంలో భారత్‌తో పాకిస్తాన్ చేతులు కలపాలని కూడా అయన అన్నారు.

—:o:—

రాష్ట్రపతితో ప్రధాని సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 2: రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్‌ను నేడు శ్రీ శాస్త్రి కలుసుకున్నారు. రేపు పుటయం 9—30 గంటలకు శ్రీ శాస్త్రి తాష్కెంట్‌కు బయలు దేరుతున్నారు.

ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి నేటి సాయంకాలం కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. యం. సాధిక్‌ను కలుసుకుని, తాష్కెంట్ సమావేశం గురించి చర్చించారని తెలుస్తోంది. శ్రీ సాధిక్ కొంచెం అస్వస్థులై ఉన్నారు.

విజయవాడ, జనవరి 2: నిన్న రాత్రి నుంచి నగరం చేమూపృతమై వున్నది. నేడు అదిపాతడపా చేమురు మధురుగా జల్లులు కురిశాయి.

టెలిఫోన్ రేట్లు హెచ్చింపు

ఈనెల 16నుంచిఅమలు: లోకల్ కాల్ 15పైసలు

న్యూఢిల్లీ, జనవరి 2: ఈ నెల 16 వ తేదీనుంచి టెలిఫోన్, టెలెక్స్ రేట్లను పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది.

దేశంలో పీటర్లు ఉన్న టెలిఫోన్ ఎక్స్‌చేంజీలలో లోకల్ కాల్‌కు యిక 15 పైసలు వంతున ఎనూలు చేస్తారు. ఢిల్లీ, బొంబాయి, మద్రాసు, కలకత్తా నాలుగు ప్రధాన నగరాలు, రోజు టెలిఫోన్ లద్దె సాలుకు రు 300 తక్కువనీటర్ ఉన్న ఎక్స్‌చేంజీలో రు 240 ఉంటుంది.

టెలెక్స్ లద్దె ఏడాదికి రు 1250 ఉంటుంది. తంతిపాలాశాఖ సరఫరా చేసిన టెలిప్రింటర్లకు లద్దె కూడా యిదే విధంగా ఉంటుంది.

ట్రంక్‌కాల్ రేట్లను కూడా సరిదిద్దుతారు ఇవి మారు యీ రేట్లపై ఏభాగాగా ఉంటాయి.

సామగ్రి ధరలు పెరగడంవల్ల, నిర్వహణ ఖర్చుపెరుగడంవల్ల కొన్ని సంకేతిక కారణాల వల్ల యీ రేట్లతో మార్పులు చేయవలసి వచ్చిందని శాఖ విడుదల అయిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

కాంగో గెరిల్లాలకు చైనా మద్దతు

పెకింగ్ రేడియో ఒప్పుకోలు

న్యూఢిల్లీ, జనవరి 2: కాంగోలో విదేశీయులు, గెరిల్లా పోరాటానికి తాము తోడ్పడుతున్న విషయం కమ్యూనిస్టు చైనా అనాలోచితంగా బయటపెట్టుకున్నది.

లియోపాల్డ్‌విల్ కాంగోలో "ప్రజాసాయుధ పోరాట్టాన్ని" మహోజ్వలంగ చిత్రిస్తూ, పెకింగ్ రేడియో ఇటీవల ప్రసారంలో "మన కాంగోటిక్ గెరిల్లా"లకు చైనా అందదండలను గురించి పేర్కొన్నది.

ఆ ప్రసారము ఇంగ్లీషు చాలా పేర్కొన్నది: కాంగో అంతటా పోరాటం జరుగుతున్నది. ప్రజాసాయుధ పోరాటానికి ప్రస్తుత పరిస్థితి అత్యంత అనుకూలంగా ఉన్నది.

సీపుల్స్ రెపుబ్లిక్ ఇటీవల ఒక సంపాదకీయంలో, ఆఫ్రికాలో కల్లోలాలను రెచ్చగొట్టే తమ విధానానికి అనుగుణంగా, ఈ విధంగా వ్యాఖ్యానించింది: "కాంగో పరిస్థితి అత్యంత తీవ్రంగా ఉన్నది. కాంగో ప్రజల విప్లవ చైతన్యం ప్రశంసనీయం!"

ఆఫ్రికా దేశాలకు కమ్యూనిస్టు చైనా సహాయంవల్ల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు లభించకపోగా, పెకింగ్ విప్లవవాదానికి, విధ్వంసకర చర్యలను రెచ్చగొట్టవానికి మాత్రం తోడ్పడుతున్నది.

చైనీస్ ఆయుధాలు విధ్వంసక చర్యలను రెచ్చగొట్టే సాహిత్యం విభిన్న ఆఫ్రికాదేశాలనుండి (వారికి తెలియకుండానే) కాంగోకు సరఫరా అవుతున్నాయి.

కాంగో గెరిల్లాలపట్ల చైనా రాజకీయ సానుభూతిని పెకింగ్ రేడియో బాహాటంగా ప్రకటించింది. చైనాలో శిక్షణపొందిన గెరిల్లాలు "చేతిపుస్తకాలు" పోరాటంలో, తోటి వారిని చంపటంలో విజయాలు సాధిస్తున్నట్లు ఆ ప్రసారం పేర్కొన్నది. మావో సిద్ధాంతాలను ఆ గెరిల్లాలకు బోధించటం జరుగుతున్నట్లుకూడా రేడియో ప్రసారం పేర్కొన్నది.

ఆర్య వైశ్య మహాసభ

విజయవాడ, జనవరి 3: "సంఘాన్ని సమూలంగా మార్చి, దేశాన్ని ముందుకు తీసుకొనిపోవాలంటే అస్తిత్వ, శ్రద్ధ, భక్తి ఎంతైనా అవసరం అని ధైర్య విధుడు నాయకులు నిత్యమూ ఉద్బోధిస్తూ, స్వీయ ప్రయోజనాలు ప్రయోజనా లాభం లేదని, త్యాగం చేయండి, కష్టాలుపడండి పరమంలో నైరాశ్యం పనిలేదు లేదు" అని యీ సాయంకాలం యిక్కడ శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి సన్నిధిలో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభను ప్రారంభిస్తూ, శ్రీ కొత్తూరు నీలకంఠయ్య అన్నారు. ఎల్.ఎల్.ఎ. ఉద్ఘాటించారు. అల్పసంఖ్యాకులం అయినా ధర్మాన్ని పాటించి నడుచుకొనే మేము సమస్యలతో సాగిపోతున్నప్పటికీ మనం మనవాళ్లకి తగిన సహకారం చేయగలం అన్నారు. ప్రపంచంలో ఒక మత ప్రవక్త తప్ప లేదు, అయినా మనమంతా ఒక్కటిగా ఉన్నామన్న కోవం మనలోనూ ప్రత్యేక అన్నారు.

ఈ సభకు శ్రీ కాకినాడ శ్రీ నారాయణ క్షేత్ర అధ్యక్షత వహించి, సాంఘిక లక్ష్యాలు, రాజకీయ విద్యాంగాలలో సమం ఎంతో మేలు జరిపివున్నారు అన్నారు. మనకు శాసనసభలలో తగిన ప్రాతినిధ్యం లేనందువల్ల వ్యాపారానికి నష్టం కలిగించే శాసనాలు చేయకుండా శాసనసభలలో చెప్పేందుకు ప్రతినిధులు పుండరు అన్నారు. గ్రామాలలో తమకు ఎలాగూ బాగుగా అవకాశాలేవు కాబట్టి పట్టణాలలోనుండే కొన్ని అవకాశాలన్నా వినియోగం చేసుకోవాలి అన్నారు. దేవాలయాలు, సత్రాలు, హాస్టళ్ళు, విద్యాలయాలు స్థాపించి వైశ్యులకు చేయున్న సేవను ప్రశంసించి యింకా ఎంతో సమాజపర బాధ్యతలను నిర్వహించవలసి అవసరం వుందన్నారు.

శ్రీ అన్నపరెడ్డి సుబ్బారావుగుప్త స్వాగతం పలికారు. శ్రీ సిద్ధి మల్లయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీ పుప్పాల గౌరీశంకర్‌గుప్త వైశ్యతారాన్ని ఆవిష్కరించారు. శ్రీ కూనిల పూర్ణచంద్రరావు వార్షిక నివేదిక సమర్పించారు. శ్రీమతి పూటూరి లక్ష్మీకాంతమ్మ ప్రార్థనగీతం ఆలపించారు. ఆమోదించిన శ్రీ కన్యకాపరమేశ్వరి సుప్రభాతపు పాటల్ని ప్రార్థన సమాజ సభ్యులు గానం చేశారు. ఈ సభ్యులు పండిత శాలువలు బహూకరించి సత్కరించారు.

శ్రీయుతులు వెల్లి మహాస్వామి, కొక్కొండ వేణుమయ్య, మిరియాల నారాయణ గుప్త, జజ్జాజి అప్పారావుగుప్త, పర్చూరు వెంకటసుబ్బారావు, బయన సీతారామరావు గుప్త, ముప్పనేని వెంకటరత్నసింహ్యా బ్రహ్మ పండం, కె. సి. గుప్త, కొణిజేటి మల్లయ్య గుప్త, సుగ్గల అప్పదులింగంగుప్త ప్రసంగించారు.

శ్రీ కాకర్ల వెంకటరత్నం అభివందన సమర్పణ చేశారు.

ఈ సందర్భంలో భోజనవిందు జరిగింది.

పూర్ణానందంపేట కాంగ్రెస్ సేవాదళం

విజయవాడ పూర్ణానందంపేటలోని కోలవరేటిస్ స్టోర్సులో ఎక్కడ కౌంటర్ ఉన్నదో, ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉంటుంది అందువల్ల మరో 3 కౌంటర్లు ఏర్పాటు చేయవలసివచ్చింది. ప్రభుత్వాన్ని కోరుతూ పూర్ణానందంపేట కాంగ్రెసు సేవాదళంవారు ఇక్కడ శ్రీ దాసా వెంకటేశ్వరరావు అధ్యక్షతన సమావేశమై తీర్మానించారు.

కొన్ని వీధులకు ముఖ్యంగా మహమ్మద్ జిన్ వీధికి నీరు సరిగా సరఫరా కావటంలేదని లంచమువల్ల నీటిసరఫరా పొడగ్యము అభివృద్ధి చేయవలసివచ్చిన పురపాలక సంఘాధికారులూ మరో తీర్మానం చేశారు. శ్రీ వై. హనుమంత రావువంటనమర్పణచేశారు.

ఆసియా లాన్ టెన్నిస్ పోటీలో కృష్ణన్ ఓటమి

కలకత్తా, జనవరి 2: ఇక్కడ జరుగుతున్న ఆసియా ఇంటర్ నేషనల్ లాన్‌టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలో జాతీయ చాంపియన్ ఆర్. కృష్ణన్‌ను జయదీప్ ముఖర్జీ వోడించాడు. స్కోరు: 6—4, 6—3, 6—2.

ఈ పోటీలో జయదీప్ ముఖర్జీ గెలవడం యిదే ప్రథమం. 1963, 1964 లోను కృష్ణన్ గెలిచినప్పుడు జయదీప్ ముఖర్జీ రన్నర్‌గా వచ్చాడు.

1953 నుండి వోడి భారతీయ ఆటగానిలో కృష్ణన్ వోడిపోవటం యిదే ప్రథమం.

రాజధాని వార్తలు

ఉత్తమ కావ్య రచనా రీతులు

జ. ధ్వాల పాపయ్యశాస్త్రి వివరణ

("ఆంధ్రప్రభ" ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 2: నాగార్జున సాగర్వర సాంస్కృతిక సమితి తృతీయ వార్షికోత్సవములు రెండవరోజు కార్యక్రమంలో శ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రిగారు "సాహిత్య సౌందర్యము" అనే విషయంపై ప్రసంగిస్తూ సాహిత్య విషయ కూడాపుల రత్యంతా వివరించారు.

డిప్యూటీ చీఫ్ లాండ్ అధికారి శ్రీ పి. ఎ. షేఖర్ అధ్యక్షత వహించారు.

శ్రీ పాపయ్యశాస్త్రిగారు తమ ప్రసంగంలో సాహిత్యంలోని సౌందర్యాన్ని ఏలా అనుభవించిందో వివరిస్తూ కవిత్వంలో అక్షర, పద, భావ, కల్పనా, నాద, వ్యాకర్ణ, సౌందర్యం, ఉన్నప్పుడే రసభావాలు కలుగుతుంటాయన్నారు. అక్షర సౌందర్యానికి, పోతనగారి భాగవతంలో గజేంద్రమోక్షంలోని పద్యాలు, పద సౌందర్యానికి "బాల రసాలసాల" పద్యము, భావ సౌందర్యానికి "శాల శీరజేంద్ర" అన్న పద్యము ఉదాహరణ అన్నారు. కల్పనా సౌందర్యాన్ని సాధించాలంటే వ్యూజ్మ్ మక్కువుండు, అవసరమని చెబుతూ కల్పనా సౌందర్యానికి తుది మెరుగు "కళాపూర్ణోదయ" మన్నారు. ఎంత మంచి కావ్యమైనా చక్కని మేటుతేటజే రాణించదని, మహాకవులే నామ సౌందర్యాన్ని గురించి తగిన శ్రద్ధవహించారని అన్నారు. అవబంధం, విపరీతార్థం, రాబంధ వ్యాకరణయుక్తంగా వ్రాసినదే మంచి కావ్యమని, ప్రతివాదము క్రమబద్ధంగా ఉంటేనే కావ్యానికి సౌందర్యమని అన్నారు. సత్యం, శివం, సుందరం కావ్యానికి ధ్యేయాలనీ, నిర్భయంగా సత్యాన్ని ప్రతిపాదించటమే సాహిత్యం లక్ష్యమనీ కరుణశ్రీ అన్నారు.

తెలుగు సాహిత్యం ప్రపంచ సాహిత్యంలో దేనికీ తీసిపోదనీ చెబుతూ కరుణశ్రీ, ఈ పవిత్రమైన ప్రాచీనతకు తెలుగు శతాబ్దానికి మూలమైన త్రిలింగ అద్దంలోనే ఉంటన్నారు.

అనంతరము పలువురు నాటకశాఖవారు "కీర్తిశేషులు" నాటకం ప్రదర్శించారు. సమితి కార్యదర్శి శ్రీ ఎస్.జి. పండితమర్పణ చేశారు.

విశాఖ జిల్లా గ్రామంలో సహకార వ్యవసాయం

మంత్రి రామస్వామికి అప్పుడు దొర వినతిపత్రం

హైదరాబాద్, జనవరి 2—విశాఖ జిల్లా భీమునిపట్నం తాలూకా కొత్తపల్లి గ్రామంలోని 30 ఎకరాల బంజరు భూమిలో సహకార పద్ధతిలో వ్యవసాయం సంఘాన్ని ఏర్పాటు చేయవలసిందని సూచిస్తూ శాసన సభ్యుడు శ్రీ అప్పుడు దొర (విశాఖపట్నం) రాష్ట్ర సహకార మంత్రి శ్రీ రామస్వామికి ఒక వినతి పత్రం సమర్పించారు.

భీమునిపట్నం తాలూకా జెండాల గ్రామం లోని 150 ఎకరాల భూమిలో కూడా ఇలాంటి సంఘాన్ని ఏర్పాటు చేయవచ్చునని కూడా అయన సూచించారు.

భోగాపురం గ్రామంలో సహకార గృహ నిర్మాణ పథకం ప్రవేశ పెట్టాలని శ్రీ అప్పుడు కోరారు.

మంత్రి ఈ సూచనలన్నీ జాగ్రత్తగా విని అవసరమైన ఏర్పాట్లు చేయగల మని చెప్పినట్లు తెలియవచ్చింది.

—:o:—

తిరుపతి దేవస్థాన సమాచార కేంద్రం వార్షికోత్సవం

ఇక్కడ ఈ పాయంకాలం తిరుమల తిరుపతి దేవస్థాన సమాచార కేంద్ర వార్షికోత్సవ సభకు అధ్యక్షత వహించి దేవస్థాన బోర్డు అధ్యక్షులు శ్రీ గాదిరాజు జగన్నాథరాజు వచ్చే సంవత్సరానికల్లా ఈ కేంద్రానికి స్వంత భవనం ఏర్పడగలదని, ఈ కేంద్రం 'ఏ' తరగతి కేంద్రంగా పరిగణింపబడిందని ఇక్కడ కేంద్ర కార్యక్రమాలలో పాల్గొన్న విద్వాంసులకు తిరుపతిలో వసతులు కార్యక్రమాలలో పాల్గొన అవకాశము లభిస్తుందని ప్రకటించారు.

శ్రీ డా. టి.ఎన్.ఎస్. చలపతిరావు సభకు ప్రారంభోపన్యాసం చేస్తూ, అర్థ సదస్సు ఖర్చు అంతా అర్థ సంప్రదాయా ప్రచారానికి పోషణ వినియోగం కావాలని సూచించారు.

స్థానికసమాచారసంస్కృతి సంఘఅధ్యక్షులు శ్రీ ఎం.వి. తల్మ స్వాగతం చెబుతూ, 11 సంవత్సరాల క్రిందట ఏర్పడిన ఈ సంస్థ కృషిని వివరించారు. తిరుపతి సమాచార కేంద్రం సమాజ్య సమావేశం ఈ సంవత్సరం ఇంకా జరగలేదని, అది వెంటనే జరిపించవలసిందిగా కోరారు. ఈ సమాజ్యపు నిర్వాహక తమ్మ కర్తల బోర్డు సమావేశంలో ఈ సమాజ్య సూచనను పరిశీలించవలసిందిగా కోరారు.

శ్రీ గుడిపాటి సాంబయ్య ప్రార్థనతో కార్యక్రమం ప్రారంభమయింది. అనంతరము శ్రీయుతులు పువ్వుదండ్ల లక్ష్మీ నరసింహా శాస్త్రి, అప్పలస్వామి రామస్వామి, మనుదేవ రాధాకృష్ణశాస్త్రిగార్లను పండిత

చారిత్రక పురుషుడు శ్రీ వి. పి. మీనన్

రాజాజీ జోహార్లు

మద్రాసు, జనవరి 3 : భారత చరిత్రలోని చారిత్రాత్మక వ్యక్తులలో శ్రీ వి.పి. మీనన్ ఒకరనీ, ఆయన చొరవ, ఉత్సాహంవల్లనే దేశంలోని అన్ని స్వదేశ సంస్థానాలు ఒకే దేశంగా రూపొందినవనీ, చరిత్రలో ఆయన కొక స్థానం లభించిందనీ, శ్రీ సి. రాజగోపాలాచారి విన్న ఇక్కడ అన్నారు.

శ్రీ మీనన్ మృతికి సంతాపము తెలియచేయటానికి, రిజ్యాంగంద్వారా ఇవ్వబడిన స్వేచ్ఛను త్యాగము చేసుకుంటూ, కాంగ్రెస్ నియంత్రత్వానికి దారితీస్తున్న వారితో పోరాడటానికి కృతనిశ్చయంతో ఉన్న రాజకీయపార్టీకి ఆయన మృతి అతిపెద్ద నష్టంగా ఉన్నదని శ్రీ రాజగోపాలాచారి పేర్కొన్నారు.

వి. పి మీనన్ మృతికి శ్రీ మున్షీ సంతాపం

బొంబాయి, జనవరి 3 : శ్రీ వి.పి. మీనన్ మృతివల్ల, దేశం ఒక గొప్ప దేశభక్తుడిని, స్వతంత్ర భారత నిర్మాణం కోల్పోయిందనీ, దేశాన్ని సమైక్యం చేయటంలో ఆయన విశ్వసించిన పాత్ర ఎప్పటికీ మరువరానిదనీ, భూతంత్రపార్టీ నాయకులు డాక్టర్ కె.ఎం. మున్షీ విన్న అన్నారు.

శ్రీ మీనన్ మృతి తమకు తీవ్రాతి తీవ్రమైన ఒక మిత్రుడ్ని తాము కోల్పోయామనీ, ఆయన తమ పంచలోనే పేర్కొన్నారు.

కేరళ గవర్నరు సానుభూతి

త్రివేంద్రం, జనవరి 3 : శ్రీ వి.పి. మీనన్ మృతివల్ల తమ రాష్ట్రానికి చిర స్మరణీయుడైన ఒక చారిత్రక వ్యక్తి అస్తమయం సంభవించిందని, కేరళ గవర్నరు శ్రీ ఎ.పి. జైన్ తమ సానుభూతి సందేశంలో పేర్కొన్నారు.

శ్రీ మీనన్ దేశానికు అంకితమైన వ్యక్తి అనీ దేశమైక్యత సాధనలో ఆయన మహిమాత్మకమైన పాత్రను నిర్వహించారనీ, శ్రీ జైన్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ కుడిభుజంగా, విశ్వసాత్రుడుగా ఆయన పని చేశారన్నారు.

విధానాలపై విభేదాలవల్లనే కృష్ణమాచారి రాజీనామా

బంగారం బాండ్ల పథకంపట్ల చిర్యలను మాజీ ఆర్థికమంత్రి వ్యతిరేకించిన సూచన

న్యూఢిల్లీ, జనవరి 3 : కేంద్ర ఆర్థిక మంత్రి పదవికి శ్రీ టి. టి. కృష్ణమాచారి రాజీనామా చేయటానికి, ప్రధాన మంత్రితో ఆయనకు గల మౌలికమైన అభిప్రాయ భేదాలే దాలావరకు కారణమని అభిజ్ఞులైన పరిశీలకులు భావిస్తున్నారు.

వ్యక్తిగత కారణాలవల్ల, ఆ అభిప్రాయ భేదాలను బహిరంగం చేయటానికి శ్రీ కృష్ణమాచారి సంకోచిస్తున్నా, బంగారంబాండ్ల పథకంపట్ల చర్యల విషయంలో ఆయనకు, ప్రధానికి మధ్య మవులికమైన అభిప్రాయ భేదాలున్నాయనీ ఎలుపటికి తెలిసి వచ్చినవి.

వైతిక, ఆచరణ పాలన్యంపట్ల కారణాల వల్ల శ్రీ కృష్ణమాచారి బంగారంబాండ్ల పథకాన్ని వ్యతిరేకించినట్లు తెలుస్తున్నది. బంగారం పథకంక్రింద, పన్నుల ఎగవేతద్వారా పోగుచేస్తున్న గుప్తధనాన్ని బంగారంగా మార్చుకొని, పన్నులదిగుంపునుంచి మినహాయింపు పొందే అవకాశం వున్నది. దీనివల్ల నిజాయితీగా పన్నులు చెల్లించేవారికి నష్టం కలుగుతున్నదని శ్రీ కృష్ణమాచారి అభిప్రాయపడినట్లు తెలుస్తున్నది.

బంగారంబాండ్ల పథకంవల్ల ఆశించినంత ప్రయోజనం కలుగదనీ, బంగారంరూపంలో గుప్త ధనం ప్రకటన నామమాత్రంగానే ఉంటుందనీ కూడా ఆయన భావించినట్లు తెలిసింది.

పాలుగల ప్రణాళిక దేశంలోని వనరుల విదేశ మారకద్రవ్యాకాశాన్ని మించిన పరిమాణంలో ఉన్నదని ఆయన భావిస్తున్నారు.

ఆర్థికమంత్రి పదవికి ఆయనకై టి.టి. కృష్ణమాచారి కంటే, ఉపమంత్రిగానే ప్రతిష్ఠాత్మక అనీతి ఆరోపణం పరిశీలనలో అనుసరించవలసిన పద్ధతిని గురించి ఏర్పడిన విభేదాలు ఆయన రాజీనామాకు అప్పటికప్పుడు కల్పించుకొన్న కారణం మాత్రమే అని భావించటం జరుగుతున్నది.

గత శనివారం రాత్రి సీతారామపురం వద్ద ఏలూరుబోడ్డుపై (విజయవాడ) కలపు దూలముం లారీ ఢీ కొన్న కారు దృశ్యం

భారత్, పాక్, ఉజ్బెక్ జాతీయ పతాకాలతో తాష్కెంట్ అలంకరణ

(1 వ పేజీ తరువాయి)

పాలించటంకూడా నిరోధించుకోగల సామర్థ్యం వారులు, మనవారులు పరిపాలించటంలో, అభివృద్ధి (రేటి పెంచుటలోనే ఈ రంగంలో—పాక్ సమస్యల అని సోవియట్ వ్యాఖ్యలు అలంకరిస్తున్నారు.

భారత ఉపఖండంలో శాంతియుత వాతావరణాలు అభివృద్ధిచెందడంకోసం భారత్, పాకిస్తాన్‌ల ప్రజలు, శాంతి కాముకులైన ఇతర దేశాల ప్రజలు తాష్కెంట్ ఘనాసేంద్రానికి తమ ఆశలు నమ్మిపెట్టిన విలువుకొన్నారని వారు చెబుతున్నారు.

భారత్, పాకిస్తాన్‌లు రెండూ తమ నివేదనలు శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్న ఆశ్యాన్ని వ్యక్తపరిచే నిదానాలు హిందీ, ఉర్దూ, రష్యన్, ఉజ్బెక్ భాషలలో ఉన్నవి. మాస్కో, వాషింగ్టన్‌లలో ప్రజలకు తెలుపుతూ ఇవ్వబడ్డ ప్రకటనలు భారత్, పాకిస్తాన్, సోవియట్, ఉజ్బెక్ సరిహద్దులలో పండే పంటలు, కూరగాయలు, పండ్లు, ఇస్తున్నట్లు ఉన్న రాయలో శాంతి లేదనే ప్రకటన తోరణంలో అలంకరించారు.

"ఫ్రాటర్నిటీ ఆఫ్ పీపుల్స్ ఇండియా బాడ్" (రాజ్యాల మధ్య శాంతి పరిఢవిల్లి) అనే నినాదాలు కూడా వ్రాయబడి వున్నాయి.

భారత్—పాకిస్తాన్ ప్రజల సౌభ్రాతృత్వానికి, హిందూస్థాన్ ఉపఖండంలో శాంతి ఉండాలని, సమస్యలు నిరాటంకంగా పోయాయి.

భారత్—సోవియట్ యూనియన్‌లమధ్య మైత్రీ సంబంధాలు అభివృద్ధిచెందాలని పేరొక నినాదం వ్రాయబడింది.

పాకిస్తాన్ ప్రజలకు మైత్రిపూర్వకమైన శుభాకాంక్షలు అనికూడా వ్రాశారు.

ప్రధాని శాస్త్రికి, అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ పేర్లు నినాదాలు ఉన్నాయి.

భారత—పాక్ నాయకులు ఉజ్బెక్ ప్రభుత్వ భవనంలోని నలుచదరపు హాలులో సమావేశమవుతారు. హాలు మధ్యలో చుట్టుకో చేయబడిన పెద్దబల్ల ఏర్పాటుచేయబడింది.

తెల్లటి సిల్కు తెరలనుంచి సూర్యకిరణాలు వచ్చి హాలులో పడి హాలుసంతటినీ ప్రకాశమానం చేస్తున్నాయి. భవనపు చెలువలకు కుడిచేలు ఎత్తి నిల్చున్న లెనిన్ శిలావిగ్రహం హుందాగా కన్పిస్తోంది.

భారత—పాక్ నాయకులు నివసించే భవనాల చెమక మంటంతో కప్పబడి ఆకర్షణీయం ఉన్న పర్వతాలు ఉన్నాయి.

వాతావరణం ఆహ్లాదకరంగా ఉన్నప్పటికీ రహదారులకు ఇరువైపుల ఉన్న వృక్షాలకు ఒక్కటి ఆకులకూడాలేదు. అయినా దానివల్ల వాటికి ఒక వింత సౌందర్యం అన్పిస్తున్నట్లుగా ఉంది.

ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జీవిత సంగ్రహాన్ని పత్రికలు ప్రచురించాయి.

శాంతియుత సహజీవన విధానానికి అంకితమైన భారత ప్రభుత్వానికి శ్రీ శాస్త్రి అధినేత అని ప్రాన్ద నివరించింది.

స్థానికంగా లభించే ఎరువుల వినియోగానికి ప్రాధాన్యం

దక్షిణమండల ఎరువుల మహాసభ నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 3 : ప్రధానమంత్రి లిజ్జిస్ట్రిని పురస్కరించుకొని అత్యవసర కార్యక్రమంలో అంతర్భాగంగా స్థానిక ఎరువుల సంపద వినియోగానికి ప్రాధాన్య మివ్వాలని మొన్న నిన్న ఇక్కడ జరిగిన సమావేశంలో దక్షిణమండల ఎరువుల మహాసభవారు నిశ్చయించారు.

విదేశీద్రవ్యార్జనలో పొగాకు ప్రాధాన్యం దృష్ట్యా పొగాకుకు అవసరమైన పొటాషియం సల్ఫేట్ దిగుమతికి పర్యవసత్నాలు చేయాలని తీర్మానించారు.

కేంద్ర వ్యవసాయశాఖవారు ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి దక్షిణ ప్రాంతంలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రతినిధులు, ఎరువుల పరిశ్రమ ప్రతినిధులు హాజరయ్యారు.

లాక్‌ఫాస్ఫేట్, సల్ఫర్ దిగుమతుల కొరతవలన ఏర్పడిన క్లిష్టపరిస్థితిని వీరు పరిశీలించారు. సూపర్‌ఫాస్ఫేట్ సంపత్తి న్యాయంగా పంపకంగా జరుగుటకు కేంద్రీకృత ఏర్పాటు అవసరమని రాష్ట్రప్రభుత్వాలు అభిప్రాయపడ్డాయి. పరిశ్రమ ప్రతినిధులు కూడా ఈ సూచనను సమర్థించారు. కాని ప్రస్తుతపు సంపత్తిపద్ధతులను సూర్యకూడదని అన్నారు.

ఒకటిన్నర పైసా కొత్త నోట్లు

న్యూఢిల్లీ, జనవరి 3 : భారతప్రభుత్వం వారు ఈ నెలలో రిజర్వుబ్యాంకు ద్వారా కొత్త పైసా ఒక రూపాయి నోట్లను విడుదల చేయనున్నారు.

కొత్త నోటు పరిమాణం పాత ఒకరూపాయి నోటు పరిమాణంకంటే కొద్దిగా చిన్నదిగా ఉంటుంది. వాటర్‌మార్కుకూడా చిన్నదిగా ఉంటుంది. డిజైన్‌లో పరికొన్ని మార్పులను తీసుకువస్తారు. ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. భూతలింగం సంతకం ఈ కొత్త నోట్లమీద ఉంటుంది.

ప్రస్తుతపు ఒకరూపాయినోటుకూడా కొత్త రూపాయితో కలసి చెలామణి అవుతుంది.

—:o:—

4 వ చెరుకు కార్మిక మహాసభ బహుమతి

ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రకటన

వాల్తేరు, జనవరి 2 : "నాలుగవ అఖిల భారత చెరుకు కార్మికుల మహాసభ బహుమతి" 1964 సంవత్సరానికిగాను శ్రీ ఎస్. శివరామకృష్ణరాజుకు, 1965 సంవత్సరానికిగాను శ్రీ ఇ. జగన్నాథరావుకు లభించినట్లు ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రకటించారు.

బహుమతి పొందినవారు ఉభయులు ప్రథమశ్రేణిలో ఎం. ఎస్.సి. (అగ్రికల్చర్) డిగ్రీకి అర్హత పొందారు.

—:o:—

ఏలూరులో కోరాడచే యక్షగాన ప్రదర్శన

జిల్లా కలెక్టరు ప్రశంస

ఏలూరు, డిసెంబరు 30 : నాట్యాచార్య శ్రీ కోరాడ నరసింహారావు ఈ సాయంకాలం ప్రదర్శించిన 'పాకిస్తాన్ దురాక్రమణ' యక్షగాన ప్రదర్శన సందర్భంలో పశ్చిమ గోదావరి జిల్లాకలెక్టర్ శ్రీ పి. ఎల్. శివరాం ప్రసంగిస్తూ, జనరల్ అయూబ్‌ఖాన్, టా. ఎస్.లైబ్రిటేసు ప్రధాని విల్సన్, ఇండోనేషియా అధ్యక్షుడు సుకర్నోలను వరుసగా దుర్యోధనుడు, దుశ్శాసనుడు, శకుని, కర్ణుడు అనే దుష్టచతుష్టయంతో పోలుస్తూ, ఈ యక్షగానంలో మొదటి యిర్వురితోబాటు మిగిలిన యిర్వురిపాత్రలను కూడా ప్రవేశపెట్టవలసిందని సలహా యిచ్చారు. అనంతరం ఈ యక్షగానంలో 'జమేదార్ హమీర్' వీరోచిత పాత్రను ప్రవేశపెట్టడంలోనూ, ఆహార్యాన్ని ప్రోత్సహించడంలోనూ పటి కర్తవ్యాన్ని బాగా నిరూపించారన్నారు.

శ్రీ రామకృష్ణారావు (జిల్లా పౌరసంబంధాల అధికారి) వందన సమర్పణ చేశారు. (పు. 2)

—:o:—

తాడేపల్లిగూడెం క్లబ్బులపై పోలీసు దాడి

28 మంది అరెస్టు

తాడేపల్లిగూడెం, జనవరి 2 : పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ ఎం. గురుస్వామి, ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. రామచంద్రుడు డిసెంబరు 29వ తేదీ రాత్రి ఈ పట్టణంలోని క్లబ్బులమీదదాడి జరిపి 28 మందిని అరెస్టు చేశారు. రు. 756 రొక్కం జూదపు పరికరాలు స్వాధీనం చేసుకున్నారు.

—:o:—

బొంబాయి, జనవరి 1 : మద్రాసునుంచి బొంబాయికి ఒక పోర్టు వెళ్ళే నౌకాయాన పద్ధతిని పెంపొందించడానికి ప్రభుత్వ యోజనా మార్గంలోని భారతదేశ మొదటి పరిశ్రమ అభివృద్ధి సంస్థ చేయనున్నదని తెలుస్తుంది.

బ్రిటన్‌లో భాషా సత్యాగ్రహం

మెర్థిర్‌టిడ్‌విల్, జనవరి 3 : వేల్స్ భాషకు హోదామైన ప్రతిపత్తిని కొనసాగిస్తున్న సమస్యాన్ని ప్రభుత్వము దృష్టికి తీసుకొని రావడంకోసం వేల్స్ భాషా సమాజానికి చెందిన అయిదుమంది సభ్యులు నిరాహారదీక్ష చేపట్టారు. మొత్తము అయిదు రోజులు దీక్షను కొనసాగించాలని వారు సంకల్పించారు. బ్రిటన్‌లో ఈ సత్యాగ్రహం జరగడం ఇదే మొదటిసారి.

గత శనివారం విద్యాధరపురంలో (విజయవాడ) ఎ. పి. యస్. ఆర్. టి. సి వారిచే వర్కర్లకు పంపిణీచేసిన ప్రారంభించబడిన సమయంలో శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ప్రసంగిస్తున్న దృశ్యం ఈ చిత్రంలో ఆర్. టి. సి. అధ్యక్షుడు శ్రీ వి. బి. రాజు, శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు గార్లను కూడా చూడవచ్చు.

విద్యా విషయములు

హోమియోపతి పద్ధతిలో తక్కువ సమయంలో M.D.H. Diploma పొందండి. ప్రాక్టిస్ ఉచితం. సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్‌కూడ పొందబడినది. వివరము లకు వ్రాయండి

Hind Homeopathic College,
(A.P.) Sompat. (Pb.)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నోటిఫికేషన్

కార్మిక అనివార్య కారణములవలన, 1956 ఆంధ్రప్రదేశ్ బాయిలర్ రూలింగ్స్‌లోని రూలు 1 మరియు క్లాస్ 11 కాంపిటెంట్ పర్సన్ సర్టిఫికేట్లు జారీచేయుటకై నిర్ణయించబడినది. కావున ఆసక్తి గల అభ్యర్థులు తేది 18 జనవరి 1966 వ రోజులలో నిర్ణయించబడిన పరీక్షలు తేది 15 ఫిబ్రవరి 1966నకు వాయిదా వేయబడినవి యీ ప్రకటనద్వారా తెలియజేయడమైనది. ఈ మార్పు పరీక్షకుగా, పరీక్షకై దరఖాస్తులు అందుకొను ఆఖరుతేది కూడా 31-1-1966తేదీనకు పొడిగించడమైనది. అభ్యర్థులకు హాల్‌టిక్కెట్లు 19—2—66 నాటికి అందునట్లు పంపబడును.

టి కె సీతారామయ్య,
చేర్మాన్, బోర్డ్ ఆఫ్ ఎగ్జామినర్స్ తో రివ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ బాయిలర్స్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్. తేది 28—12—65.

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (1956జీవితబీమా కార్పొరేషన్‌ను స్థాపించ న్మాపిలబడినది) హైదరాబాద్ డివిజనల్‌ఆఫీసు: శ్రీ కొడెపల్లి పాతప్ప, హెడ్‌మాస్టర్, పి. ఎస్. ఎలిమెంటరీస్కూలు, అల్లాపురంపేట్, జనంత పూరుజిల్లా. వారి జీవితంపై ఎల్. ఐ. సి. ఆఫ్ ఇండియా, హైదరాబాద్ డివిజనల్ ఆఫీసు జారీచేసిన నెం. 37554890 పాలసీపాలసీ పోటీసు పద్నిగండుగ ఈ నోటీసు తేదీ లగాయతు నెలలోగా ఎట్టిఆక్షేపణలుఅందకపోతే డూప్లికేటుపాలసీ జారీచేయగలము. బి. రామ, డివిజనల్ మేనేజరు, హైదరాబాద్.2—1—66

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

టెండరు నోటీసు నెం. 29

NO SE 5/433 (1) /65-CED తేది 16-12-1965

మూవరింటెండింగ్ ఇంజినీర్, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి., ముషీరాబాద్, హైదరాబాద్—20 వారిచే ఈ క్రింది పనులకు సీలుచేసిన టెండర్లు పి. డబ్ల్యు. డి., హైవేస్, కాల్వలు మరియు మునిసిపాలిటీ లిజ్జిన్దు కంట్రాక్టర్లనుండి కోరబడుచున్నవి. పదరు అధికారిచే టెండర్లను వారి కార్యాలయమునందు 17—1—1966 తేదీ మధ్యాహ్నం 2—30 గంటల వరకు అందుకొనబడి, అదేరోజు మధ్యాహ్నం 3—00 గంటలకు తెరువబడును.

క్ర.సం.	పని పేరు	ధరావత్తు సొమ్ము పూర్తిచేయబడిన కాలము
1.	హైదరాబాద్ (ఆం.ప్ర) దిల్‌కుషాగార్ వద్ద బస్‌డిపో నిర్మాణము. గారేజికి స్టీల్ ట్రస్కర్‌తోపాటు M.c's ఆఫీసు మరియు స్టోర్స్ ఆనెక్స్— Reg.	రు. 720/— మార్చి 1966

పైపనికి సంబంధించిన కంట్రాక్టు లన్నిటికు టెండరు చెందినది. పైపనికి టెండరు షెడ్యూల్లు 10—1—1966 తేదీ నుండి ఇవ్వబడును. ఒక్కొక్క టెండరు షెడ్యూలు ఖరీదు రు. 5—10 పైసలు.

అన్‌రిజిస్టర్డు కంట్రాక్టర్లుకూడ టెండర్లు పెట్టవచ్చును. కాని వారికి పని అప్పగించుటలోపల తమ సాల్వెన్సీ, అనుభవము, ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు వగైరా రాబోవు పక్షి రిజిస్టరు చేయించుకొనవలెను. టెండరు షెడ్యూల్లకు రు. 5—10 పైసలు చెల్లించి అన్ని పనిరోజులందూ మూవరింటెండింగ్ ఇంజినీర్, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి., ముషీరాబాద్, హైదరాబాద్—20 వారినుండి పొందవచ్చును.

ధరావత్తుసొమ్ము లేకుండ దాఖలగు టెండర్లు నిరాకరించబడును. ధరావత్తుసొమ్మును వగదుగా లేక బ్యాంకుడ్రాఫ్టుద్వారా చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి., ముషీరాబాద్, హైదరాబాద్—20 వారికి చెల్లించవలెను. చెక్కులు అంగీకరించబడవు.

సూపరింటెండింగ్ ఇంజినీర్.

మచిలీపట్టణము మునిసిపాలిటీ

ప్రకటన (A 1-1225/65 తేది. 30-12-65)

ది. 28—1—66వ తేదీ ఉదయం 11 గం. లగాయతు పురపాలక సంఘ కార్యాలయములో 1966—67 సం. నకు ఈ క్రింది అంశములపై వేజ్ పనులు చేసుకొనుటకు, మాంసపు దుకాణములు, పార్కు ప్రక్కగల ఖాళీస్థలము గుత్తకు ది. 1—4—66 నుండి 31—3—67 వరకు ఒక సం.ము కాలము గుత్తకు ఇచ్చుటకుగాను, ది. 29—1—66 మరియు 31—1—66వ తేదీ ఉదయము 11 గం. లకు లగాయితు పట్టాభి మార్కెట్టులోని కొట్లు, 1—2—66వ తేదీ 11 గం. లగాయితు, హనీ.వారకొట్లు, వరండా కొట్లు, ది. 2—2—66వ తేదీ 11 గం. లగాయితు కె.వి. రమణయ్యనాయుడు మార్కెటు కొట్లు మరియు కొత్త బస్టాండువద్ద మునిసిపల్ కొట్లు ది. 1—4—66 నుండి 31—3—69వరకు మూడు సంవత్సరముల కాలము గుత్తకు ఇచ్చుటకు మునిసిపల్ ఆఫీసులో పెట్రోలరీగారిచేగాని ఆయన అధికారముపొందినవారిచేగాని బహిరంగముగా వేలము చేయబడును. వివరములకు 25 పైసలు చెల్లించి అచ్చు వేసిన నోటీసు ప్రతిని పొందవచ్చును.

గుత్త వివరములు	ధరావత్తు సొమ్ము
1. కటేలో (ఎద్దులు, దున్నపోతులు, పంటలు)	రు. 50—00
ప్రతిరోజు రుసుము వసూలుచేసుకొను హక్కు	
2. —డిటో— (గొర్రెలు, మేకలు)	,, 100—00
3. ముట్నూరికృష్ణారావు కూరగాయలబజారు పండ్లరుసుకాణములు	,, 800—00
4. పాతకుందేల బజారులో	,, 200—00
5. జగన్నాథపురములోని పచ్చగడ్డి బజారులో	,, 50—00
6. పరిగడ్డి, జనపకట్ట బజారులో (తాపీవరపడ్డలము చిలకల పూడిలో స్థలము)	,, 150—00
7. మీర్ అహమ్మద్‌తిఖీ చేపల బజారు కొత్తకుందేల బజారు పంది మాంసము లో	,, 500—00
8. బందరువీధి పాలరామప్ప పేటలోని చర్మ బజారులో	,, 500—00
9. చేపల బజారులోనికి వచ్చు సైకిళ్లపై ఫీజు	,, 10—00
10. పట్టాభిమార్కెట్టులోని 8 సిమెంటు బోర్డులపై అడ్వర్టయిజుమెంటు చేసుకొనుటకు	,, 100—00

(2) డా. పట్టాభిమార్కెట్టులోని మరియు కె.వి. రమణయ్య మార్కెట్టులోని కొట్లు మరియు కూరగాయల బజారు, చర్మబజారు, కటేళాలు, పాతకుందేల బజారునందలి మునిసిపల్ కట్టడములపై అంటించు కాగితములపై ఫీజు వసూలుచేసుకొనుహక్కు రు. 50—00

11. వాటరు వర్కు కాంపౌండులో
1) లాటి అమలు కోసుకొనుటకు రు. 10—00
2) పచ్చ గడ్డి కోసుకొనుటకు రు. 15—00

(సం) ఎన్. కృష్ణమూర్తి,
పెట్రోలరీ ఇన్‌చార్జి.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, జనవరి 3 : కె. జయప్రకాశ్‌రావు అండ్ కంపెనీ ఉస్మాన్‌గంజి హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	
2. పసుపు జొన్నలు	
3. పచ్చ జొన్నలు	
4. పసుపు	100—138
5. కందులు	75—83
6. ఎర్రకందులు (చిన్నవి)	72—75
7. పెసలు	86—92
8. మినుములు	75—82
9. అలసంలు	
10. శనగలు	132—134
11. ఉలవలు	62—65
12. బెల్లము	40—56
13. మిర్చి	145—285
14. చింతపండు	180—270
15. ఉల్లిగడ్డ	16—24
16. గోధుమలు	150—160
17. ఎర్ర గోధుమలు	115—120
18. పక్క గోధుమలు	103—106
19. కుసుమలు	
20. నువ్వులు	165—200
21. ఇలాతి పలుకు చిన్నది	129—131.50
22. ఇలాతిపలుకు పెద్దది	172—174
23. ఆముదాలు	108—114
24. ప్రత్తి గింజలు	66—68
25. మంచినూనె	
26. పెద్ద కందిపప్పు	106—110
27. చిన్న కంది పప్పు	95—97
28. మినపప్పు	95—103
29. పెసరపప్పు	117—119
30. శనగపప్పు	
31. పరిశనగపప్పు	108—109
32. లంకపప్పు	
33. ధనియాలు	190—215
34. ఇలాతికాయ	110—115

వెండి మార్కెట్

హైదరాబాద్, జనవరి 3 : పమ్మరాజు రాఘవులుగారి చంద్రయ్య, వెండి బంగారం, సరుకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాద్, పిన్ నెంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 320—00
2. వెండి 10 గ్రాములు రు. 3—25

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, జనవరి 3 :

వెండి కిలోగ్రాం	రు. 326—00
వెండి చిల్లరధర 10 గ్రాములు	రు. 3—30

వేరుశనగనూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 100కిలోగ్రాములు లెక్క	రు. 320—00

వేరుశనగకాయలు

బోల్డు 80 కిలోగ్రాముల గుడీయర్ కొత్త పంటకి	రు. 122—00

ఆముదం

100 కిలోగ్రాములు శివనత్తూరు	రు. 275—00

కొబ్బరినూనె

స్పాట్ ఎం. ఎఫ్	రు. 91—50
అరోవ్	రు. 90—75
రాజా	రు. 90—75

వేరుశెనగపిండి

72 కిలోల బస్తా	రు. 38—50

ఎసిసి సిమెంటు

పంపిణీ విధానము

ది అసోసియేటెడ్ సిమెంటు కంపెనీస్ లిమిటెడ్ మరియు ది సిమెంటు మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారు

ఎ.సి.సి సిమెంటు వాడుకదారులందరికీ నూతనసంవత్సర శుభాకాంక్షల నందజేయుచూ, 1966 జనవరి 1వ తేదీనుండి సిమెంటుపైగల కంట్రోలు లన్నియు ఉపసంహరింపబడినవని తెలియజేయుటకు మిక్కిలి సంతసిస్తున్నారు.

సిమెంటు వాడుకదారు లందరిపట్ల కారముతో "సిమెంటు నిబంధనల తొలగింపు" విజయవంతమగుటతథ్యమని ఆశిస్తున్నారు. ప్రభుత్వ రేట్ కంట్రాక్టు ఇండెంటర్లు, ప్రభుత్వానుబంధసంస్థలు, నిర్మాణాత్మకమైన పరిశ్రమలు మరియు లఘువరిశ్రమల అవసరములను, సిమెంటు అలాట్‌మెంట్ అండ్‌కో ఆర్డినేటింగ్ ఆర్గనైజేషన్ వారు జారీచేయు సిమెంటువిడుదలకు తత్ఫలితంగా పూర్తిగా గమనించుకొనబడును. వ్యవసాయదారుల సిమెంటు అవశ్యకతలకు ప్రాముఖ్యమునుబట్టి యివ్వబడును. సిమెంటువాడు ప్రజలలో ఎక్కువమందికి తక్కువగా వాడువారైనా మరియు ఎక్కువగా వాడువారైనా సరే, నిష్పక్షపాతముగా సిమెంటు పంపకము జరుగునట్లు చూచుటకై ప్రజలు తమ అవసరములను, రిజిస్టరుచేసికొని, సప్లయిలు పొందుటకై ఒక విధానము నిర్ణయింపబడినది. ఈ విధానముయొక్క వివరములకు సిమెంటు మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌యొక్క బ్రాంచి ఆఫీసులనుగాని లేక సమీపమందలి ఎ. సి. సి. స్టాకిస్టునుగాని సంప్రదించగోరడమైనది.

సిమెంటు వాడు ప్రజల ఎఱుకకు నిమిత్తము కొన్ని ముఖ్య సూచనలు క్లుప్తముగా ఈ క్రింద తెలుపబడియున్నవి :—

ధర : 1966 జనవరినుండి మార్చివరకు ఇండియా మొత్తముమీద నైలుఫార్టిలతోసహా (ఎఫ్ ఓ. ఆర్) ప్యాకింగు చేసిన సిమెంటు మెట్రిక్ టన్ను ఒకటికి రు. 171-12వంతున వుండును. అమోదింపబడిన చిల్లర విక్రయ ధరలు స్టాకిస్టుల షాపులవద్ద/డిపోలవద్ద స్పష్టముగా కన్పించునట్లు ప్రకటింపబడును.

సిమెంటు లభ్యము : ప్రస్తుతం లభింపగల సిమెంటు అంతయు చేరి అవసరమైన దానికంటే కొంత తక్కువగానున్నది. కానీ త్వరలోనే అదనపు ఉత్పత్తి చేయబడి, ధారాళముగా లభింపగలదు. అదిమొదలు సప్లయిలు సక్రమముగా పంపిణీ కాగలదు. కాబట్టి ప్రజలు ప్రస్తుతము తమ కొనుగోళ్లు అతి ముఖ్యమైన అవసరములకు మాత్రమే పరిమితము చేసికొనగోరడమైనది.

సప్లయిపొందే ప్రదేశము : అధికారము పొందిన విక్రయదార్లనుండి మాత్రమే కొనండి. అధికారము పొందని విక్రేతల నుండి కొన్నయెడల కత్తిపరకు కొను ప్రమాదము వుండవచ్చును.

ధర చెల్లింపు : అమోదించిన చిల్లర విక్రయపుధరకంటే ఎక్కువ చెల్లించవద్దు ప్రతి కొనుగోలుకు బిల్లు అడిగి తీసికొనండి.

రవాణామీద తనిఖీ : భవన నిర్మాణ స్థలమువద్దను సిమెంటు చేరవేయుచున్నప్పుడు మార్గమధ్యములో దొంగతనములు లేక తుంటరినములు జరుగకుండుటకై పరిమైన తనిఖీ అవసరము

సంస్థల అవసరములు : అనుపత్రులు, పాఠశాలలు వగైరాలవంటి సంస్థల అవసరములకు ప్రాధాన్యత మూపవలసిందిగా స్టాకిస్టులకు తెలియజేయబడింది

నిజమైన వాడుకదారులకు మాత్రమే అమ్మకము : నిజమైన వాడుకదారులకు మాత్రమే సిమెంటు సప్లయి చేయబడుటకై మునిసిపాలిటీవారి అంగీకారపు బిరిజినల్ ఉత్తర్వులుగాని, తగిన యితర అధికారుల ఉత్తర్వులుగాని భవన నిర్మాణ నిపుణుని సర్టిఫికేట్లతో సహా జతపర్చిన వారి అవసరముల ఆర్డర్లు మాత్రమే అంగీకరింపవలసినదని సి ఎం ఐ. తగు జాగ్రత్త తీసికొనుచున్నది.

మరామత్తులు : జరూరైన మరామత్తులకు వెంటనే సిమెంటు సప్లయి చేయుటకై తమ స్టాకులో కొంత శాతము ప్రత్యేకించి వుంచవలసిందిగా స్టాకిస్టులందరికి తెలియజేయబడినది. ఇంటియజమానులైనయెడల వారి అసెస్‌మెంటు రశీదును మరియు అద్దెకున్నవారైనయెడల వారి అద్దె రశీదులనుచూపించి సిమెంటు పొందవచ్చును.

ది అసోసియేటెడ్ సిమెంటు కంపెనీస్ లిమిటెడ్.
ది సిమెంటు మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

సి. ఎం. ఐ. ఆఫీసులు : బొంబాయి, అహమదాబాద్, బెంగుళూరు, కలకత్తా, కోయంబత్తూరు, న్యూఢిల్లీ, ఇండోర్, కాన్పూరు, మద్రాసు, పాట్నా, సికింద్రాబాద్.

ACC
the hallmark of top quality cement

JWT-CMI. 4518

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామసం. పౌషమాసం శు॥ ద్వాదశి 1966 సం. జనవరి 4 మంగళవారం మంగళ ॥ ద్వాదశి: సా. 6—59 వృశ్చిక: వ. 11—28 వర్జ్యం: రా. 2—36 మొదలు 4—07 వరకు.

1966 సం. జనవరి 5 బుధవారం బుధ ॥ త్రయోదశి: సా. 4—48 తరువాతి: . 10—10; వర్జ్యం వ. 3—19 మొదలు 4—47 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మ మనుచెప్పెన్.
(పోతనామాత్యుడు)

శ్రీ విశ్వావసునామసం. పౌషమాసం శు॥ ద్వాదశి మంగళవారం

కొత్త ఆర్థికమంత్రి

—:o:—

శ్రీకృష్ణమాచారి ప్రభుత్వ విధానాలవిషయంలో తేడాలు, మంత్రి మండలిలోని ఇతరులతో అభిప్రాయభేదాలు వచ్చి రాజీనామా చేయలేదు. ఇంతవరకు ఆయనగాని, ప్రధాన మంత్రిగాని చెప్పిన కారణాలనుబట్టి చూస్తే, ఒకమంత్రిపైన ఇతరులు ఆరోపణలు చేసినప్పుడు ప్రధాన మంత్రి ఏమి చెయ్యాలి? అన్న సమస్యపై మాత్రమే అనులు సంగతి అంతా ఆధారపడి వున్నట్లు విదితం అవుతున్నది.

భారత దేశంస్వాతంత్ర్యాన్ని పొందిన తర్వాత దాదాపు ఆరు గురుదాకా ఆర్థికమంత్రులురాజీనామాలు ఇచ్చారు. వీరిలో శ్రీకృష్ణమాచారి రెండుసార్లు రాజీనామాఇవ్వవలసివచ్చింది. ఇట్లా భారతి ఆర్థికశాఖ, మంత్రులకు నిలకడను కల్పించేశాఖగా ఇంతవరకు రూపుపొంద లేదు. ఇటువంటి స్థానంలోనికి ఇప్పుడు, దేశంలో సామాన్యప్రజ ఎరుగని ఒక వ్యక్తిని ప్రధానమంత్రి నియమించుకున్నారు కాంగ్రెస్ పార్టీలో కూడా ఆయన పెద్ద నాయకులలో ఒకడు కాదు పార్లమెంటుకు ఎన్నిక అయినా, ఆట్టేపాట్లు ఆ పార్లమెంటులో ఆయన మాట్లాడిన జాడ కూడా కన్పించదు. అయితే ఆయన కంపెనీ ధర్మ శాస్త్రంలోను, రాబడివన్ను చట్టం విషయంలోను అత్యంతము నిపుణుడని ప్రసిద్ధులైన పారిశ్రామిక వేత్తలు మెచ్చుకుంటున్నారు ఆ కారణం చేతను, ఆయన న్యాయవాది వృత్తిలో ప్రసిద్ధిని పొందివున్న కారణంచేతను, ఈ ఆర్థికమంత్రి ఎదవికి తగిన వ్యక్తేనని చెప్పవచ్చును.

కొత్తఆర్థికమంత్రిశ్రీ శచీంద్ర చౌధురి తమ ఎదవిని స్వీకరించిన వెంటనే పత్రికా విలేఖరులతో జరిపిన గోష్ఠిలోబట్టిచూస్తే, దేశం ఎదుర్కొంటున్న పరిస్థితిని ఆయన స్పష్టంగా అర్థం చేసుకున్నట్లు విదితం అవుతున్నది. ఇప్పుడు మనం ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యంగా మూడు వున్నాయి. 1) క్లిష్టమైన ఆర్థిక పరిస్థితి (2) రక్షణ వ్యయాధిక్యము (3) పన్నుల భారము ఈ మూడు సమస్యలు వేరువేరుగా వున్నట్లు కనిపించినా, ఒకేఒక విషయానికిసంబంధించిన మూడు అంశాలు ఇవి. ఇందులో వున్న ఇంకో విషయం ఏమిటంటే, ఇప్పుడు రక్షణ వ్యయాధిక్యం అన్న సమస్య యేర్పడకపోయినా, దేశంలో ఆర్థికస్థితి ఇప్పటికున్న ఎంత మాత్రం మెరుగ్గావుండేదికాదు. అందువల్ల రక్షణవ్యయం అధికం కావడంవల్ల దేశంలో ఆర్థికక్లిష్ట స్థితి ఏర్పడిందని వాదించి లాభం లేదు.

కాబట్టి నూతన ఆర్థిక మంత్రి ఇప్పుడు దేశం ఎదుర్కొంటున్న ఈ క్లిష్టస్థితినిరద్దుబాటుచేయడం ఎట్లా అన్నది ప్రధాన విషయం. పత్రికా విలేఖరులతో గోష్ఠిలో ఆయన చెప్పిన దాన్ని బట్టి నూతన ఆర్థిక మంత్రి అందుకు సిద్ధంగా వున్నట్లు అర్థం అవుతున్నది.

దేశంలో ఇప్పుడు పన్నుల భారం అధికంగా వుంది. ముఖ్యంగా వ్యక్తి ఆదాయాల మీదను, కంపెనీల మీదను ఈ భారం ఎక్కువ. కంపెనీలకు పన్నులు అన్నీ కిట్టిన అనంతరం పెట్టుబడి క్రిందకు మార్చేందుకుగాను ఆట్టేమిగలడంలేదు పైగా పరిశ్రమల స్థాపనలో, వ్యాపారంలో ప్రభుత్వం పోటీవలన మార్కెట్టులో కూడా కంపెనీలకు పెట్టుబడి లభించడం కష్టం అవుతున్నది నూతన ఆర్థిక మంత్రికి కార్పొరేటు సుంకాలు, పెట్టుబడి కూడికపై వాటి విపరిణామాలు తెలియనివి కావు అందువల్ల ముందుగా, ఈసారి బడ్జెట్ లో ఈ విషయమై అయిన ఎట్టించుకొని పని చేయవలసివున్నది ఏవో కొన్ని సిద్ధాంతాలకు-అవి కూడా ఇతర దేశాలు అమలువరచి పరికి రాని పని వదలివి-అంటిపెట్టుకొని వుంటున్నందువల్ల ఇటువంటి విపరీతి ఎర్పడుతున్నది. అందుకే శ్రీ చౌధురి పత్రికా విలేఖరులతో తమ గోష్ఠిలో "ఏవో సిద్ధాంతాలకు ముడిపెట్టుకొని కూర్చోడం-అభివృద్ధి లక్షణంకాదు; అవసరమైతే వాటిని మార్చాలి" అన్నారు.

ఆ మార్చవలసింది — మన దేశం ఆర్థిక విధానంలో చాలా వుంది. అధికంగా పన్నులు విధించి, అవి వసూలు కాక, ఆదాయం తగ్గినప్పుడు కొత్త పన్నులు విధించవలసివస్తున్నది. కాని పన్నులుతగ్గించి కష్టేవారిపై ఆ భారాన్ని కొంతవరకు తగ్గిస్తే పన్నులవలనఆదాయం సుస్థిరంగా వసూలు కావడిమేరకి పన్నులు కట్టేవారు కూడా సంతోషిస్తారు అమెరికాలో శ్రీ జాన్సన్ అధికారంలోనికి వచ్చిన అనంతరం ఇటువంటిపనే చేశారు. అందువల్ల ఆక్కడి కిల్లిన సత్ఫలితాలను మన ప్రభుత్వం ఎరిశీలించవచ్చు

భారత దేశంలో ఒక్క శ్రీ మొరార్జీ దేశాయ్, శ్రీ సి. డి. దేశ్ ముఖ్‌లు తప్ప తక్కిన అందరు ఆర్థిక మంత్రులు అంతగానో, ఇంతగానో వ్యాపారంతో సంబంధం వున్నవారే ఇప్పుడు శ్రీ చౌధురి కూడా అటువంటివారే అందువల్ల పూర్వపు ఆర్థిక మంత్రులు ఏమి లోటుపాట్లకు గురియైనారో పరిశీలించి, శ్రీ చౌధురి భారత ఆర్థిక వ్యవస్థను దిక్కుబరచవలసి వుంటుంది. దేశ ఆర్థిక వ్యవస్థ దిక్కుబడాలి అంటే వస్తూత్పత్తి అధికం కావాలి. అప్పుడే ద్రవ్యోల్బణం తగ్గుతుంది. అందుకు ఇతరమైన మార్గాలను అనుసరించడం రోగం సంగతి తెలిసి కూడా ఏని చేయని మందును వాడిటం వంటిది అందువల్ల నూతన ఆర్థిక మంత్రి "వస్తూత్పత్తి ప్రదాయకి"మైన పద్ధతులను అనుసరించగిలనని సోమి ఇవ్వడం ముదావహంగావుంది

ఆర్థిక మంత్రి యొక్క బాధ్యత సాధ్య సంపత్తి, సమస్త పద్ధతులలో పంపిణీ అయ్యేట్లు చూడటం ఒక్కటేకాదు. ఆ సంపత్తి అభివృద్ధి చెందేట్లు చూడటము. అందుకు తగిన విధానాలను అనుసరించవలసి కూడా వుంది. ఆర్థికమంత్రి గనుక దేశాభ్యుదయ దాయకములైన విధానాలను అనుసరిస్తూవుంటే, ప్రజలు ఒకరు కోరకుండానే త్యాగాలు చేస్తారు; సహకరిస్తారు.

ప్రభుత్వం ఇంతవరకు భారీ పరిశ్రమలకు మాత్రమే ప్రాధాన్యం ఇచ్చి, వాడకం వస్తువుల పరిశ్రమలను గురించి అశ్రద్ధ చెయ్యడం వల్ల దేశంలో ఒక విధమైన అవ్యవస్థ ఏర్పడి, ప్రజలు నానా బాధలు పడవలసిన పరిస్థితి తలెత్తయుంది. ధరలు పెరగడానికి కూడా ఇదే కారణం. నూతన ఆర్థిక మంత్రి తమ హయాంలో ఈ అవ్యవస్థను దిక్కుబెట్టవలసి ఉంది.

తాష్కెంట్ సమావేశం-దాని ప్రాముఖ్యం

ఈరోజు, అనగా 1966 జనవరి4వ తారీఖున తాష్కెంట్‌లో భారత్,పాకిస్తాన్ మధ్య మంతనాలు ప్రారంభం అవుతున్నాయి. ఈ మంతనాలు ఎటువంటి షరతులుకాని లేకుండా జరగాలని ప్రధాని శ్రీ శాస్త్రి అన్నారు. షరతులు అంటూ లేకుండానే పాకిస్తాన్ ఈ మంతనాలకు వస్తున్నట్లు రష్యా ప్రధాని శ్రీ కోసిగిన్ భారత దేశానికి తెలియజేశారు. శ్రీ కోసిగిన్ చెప్పిన యీ మాటను పాకిస్తాన్ ఇంతవరకు కాదనలేదు. కాశ్మీర్‌ను గురించి, శ్రీ అయూబ్‌ఖాన్ ఏమి మాట్లాడినా, తాష్కెంట్ సమావేశంలో తాము పాల్గొనేందుకు షరతులు పెట్టమని గాని, ఆ షరతులంటూ వున్నాయనగాని అనలేదు. భారత్ పాకిస్తాన్ దేశాలమధ్య సంబంధాలనుగూర్చి ప్రధానంగా యీ చర్చలు జరుగుతాయి. ప్రత్యేకంగా ఒక సమస్యను గూర్చి జరగవు. ఈ సంబంధాలను గూర్చిన చర్చల సందర్భంలో బహు సమస్యలు ప్రసక్తాలు కావచ్చు. అది వేరే విషయం. శ్రీ ప్రెస్‌చాప్రెస్టేట్స్‌మన్ పత్రికలో వ్రాసినట్లు ప్రధాని శ్రీ శాస్త్రి గూడా ఈ చర్చలలో కాశ్మీర్ ఎంతమాత్రం ప్రసక్తం కారాదని అనలేదు. భారత్ పాకిస్తాన్‌ల మధ్య సమస్త సంబంధాలపైనా చర్చ జరిగే సందర్భంగా, ఆ సమస్తంలో ఒక అంశంగా ప్రసక్తం అయినప్పుడు ఆ వ్యవహారం వచ్చినా అభ్యంతరంలేదు. కాని అది ప్రధాన విషయము, తక్కిన సంబంధాలు ఆనుషంగికా మాత్రం కారాదు. శ్రీ కోసిగిన్ భారత్‌కు తెలియజెప్పిన దాన్నిబట్టి, పాకిస్తాన్ ఇందుకు ఆమోదించినట్లు భావించవలసివుంది.

ఇట్లా ఈ రెండు రాజ్యాలమధ్య ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయగల్గినందులకు ముఖ్యంగా రష్యాను అభినందించాలి. ఎందుచేతనంటే ఇక్కడ రష్యా తనమీద పెద్ద భారాన్ని వేసుకున్నది. ఇప్పుడు మంతనాలను ప్రారంభం చేయించడంవరకు అయితే రష్యా వెనుకకు వచ్చింది. అధ్యక్షం కలిసి రాక ఇవి విఫలం అవుతాయి అనుకుందాము? అప్పుడు రష్యా ఏమవుతుంది? తాను తలపెట్టిన ప్రయత్నం వృథాగా, రష్యా ఏమి చేస్తుంది? పోయిట్ వాయకులు పట్టుదలతో ప్రయత్నంచేసి, ప్రయత్నంచేసి, యీ మంతనాలకు భారత్, పాకిస్తాన్‌లకు ఒప్పించారా? నిజంగా ఈ ఉభయ దేశాలమధ్యవున్న తగాదాలను ఏదో విధంగా, పూర్తిగా కాకపోయినా, కొంతవరకైనా సర్దుబాటు చేయగల మన్న ధైర్యమే లేకపోతే రష్యా వాయకులు ఇట్లా చేస్తారా? ఇంతవరకు పోయిట్ వాయకులు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం విషయంలో ఎంతో రాజనీతిని ప్రదర్శించారు. ఇప్పుడు గూడా అదే పీఠిని ఉపయోగించి ఈ సమావేశం జయప్రదం అయ్యేట్లు చేయగలమన్న ధైర్యం లేకపోతే, ఈ సమావేశాన్ని ఎందుకు ఏర్పాటు చేస్తారు? భారత్—పాకిస్తాన్ వివాదాలయొక్క పరిష్కారానికి రష్యా యేదైనా శ్రుతి సూత్రాలను కనిపెట్టిందా? అట్లాకాని పక్షంలో యీ సమావేశాన్ని ఎందుకు జరిపిస్తున్నది? భారత్ పాకిస్తాన్‌ల సమస్త సంబంధాలు తప్ప, కాశ్మీర్‌ను గురించిన చర్చకురారాదని భారతదేశం అంటున్నది. ఇప్పుడు యీ చర్చలు అంటూ ప్రారంభమైన తర్వాత ఆ వ్యవహారం చర్చకు రాకుండా వుంటుందా? అట్లా జరగకుండా రష్యా వాయకులు చేయగలరా? ఇటువంటి ప్రశ్నలు ఎన్నో ఇక్కడ ఉన్నాయి.

ఇటువంటి ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాన్ని ఎవ్వరూ చెప్పలేరు. అయితే కొందరు రష్యా ఏదో చేయగలదని అనుకుంటున్నారని, అందుకు తగిన శక్తి గూడా రష్యాకు వున్నదని అంటున్నారు. ఆ శక్తియొక్క లక్షణం ఏమిటోమాత్రం చెప్పడంలేదు. భారతదేశం పాకిస్తాన్‌లకు రెండింటికి రష్యా సహాయం చేస్తున్నది. ఇటీవల దాదాపు 9 కోట్ల డాలర్లదాకా పాకిస్తాన్‌కు ఆర్థిక సహాయాన్ని సమకూర్చింది. ఇంకా సహాయం చేసేందుకు సిద్ధంగావుంది. ఆ విషయమై మంతనాలు జరుగుతున్నాయి. భేదవిధంగా భారతదేశానికి కూడా రష్యా సహాయం చేసింది. అయితే ఈ రెండు దేశాలకు ఒక్క రష్యా మాత్రమే సహాయం చెయ్యడంలేదు. అమెరికా మొదలైన దేశాలు కూడా సహాయం చేస్తున్నాయి. రష్యా చేస్తున్న సహాయంకంటే, యీ తక్కిన దేశాల సహాయం పెద్ద ఎత్తులోవుంది. కాబట్టి ఈ సహాయం విషయం ద్వారా రష్యా తన ప్రయత్నాన్ని జయప్రదం చేసుకోగలుగుతుంది అని వాదిస్తే అది తర్కానికి నిల్వదు. ఆ ఆర్థిక సహాయం చెయ్యడంవల్లనే ఆ యా దేశాలమీద, సహాయం చేస్తున్న దేశాలకు అధికమైన పలుకుబడి లభిస్తుందని అంగీకరించే పక్షంలో అమెరికాకన్నా రష్యాకు యీ రెండు దేశాలమీద ఎక్కువ పలుకుబడి వున్నట్లు అంగీకరించేందుకు వీలవుతుంది. కాబట్టి ఈ ఆర్థిక సహాయం వ్యవహారాన్ని ఇక్కడ కారణంగా చెప్పేందుకు, చెప్పినప్పుడు అంగీకరించేందుకు వీలు కల్పించదు.

అందువల్ల ఇక్కడ ఒక్క విషయం మాత్రమే భారత్ పాకిస్తాన్ వ్యవహారాలలో రష్యాయొక్క ప్రాముఖ్యానికి సంబంధించి కన్పిస్తున్నది. భారత్—పాకిస్తాన్ యుద్ధం పండ్రెండురోజులేవేసి, ఆ సందర్భంలో భద్రతామండలిలో జరిపిన చర్చలు, తీర్మానాల విషయంలో వేసి రష్యా వైఖరి ఈ ఉభయ దేశాలపట్లను తులనాత్మకంగానే వుంటూ వచ్చింది. భారత దేశంపట్ల అసలు వైఖరిలో మార్పు తేకపోయినా, ఆ వైఖరిని పక్షిత్రికరించే పద్ధతిలో కొంత మార్పు వచ్చింది. ముఖ్యంగా కాశ్మీర్ వ్యవహారానికి సంబంధించినంతవరకు సోవియట్ రష్యా ఒక విధమైన తటస్థ వైఖరిని వహిస్తూ వచ్చింది. పాకిస్తాన్‌వారు ఇది తమకు అనుకూలంగా ఉన్నట్లు అర్థం చెప్పుకున్నారు. రష్యా వైఖరి పూర్తిగా మారిపోయిందేమోనని భారతదేశం అనుకునేందుకు వీలు లేకుండా, ఈ వ్యవహారంలో మనవాదాలనే పూర్తిగా బలపరుస్తూ వున్నట్లు కూడా రష్యా వ్యవహరించింది. అందులో రష్యా వైఖరిలో ఏ కాస్త మార్పు వచ్చినా, అది పూర్తిగా మారిలేదని, ఆ వైఖరి మారకుండా చూచుకోవలసి వున్నదని మొదలైన భావాలను భారతదేశంలో కల్గేట్లు చేసింది. ఇట్లా భారతదేశం, పాకిస్తాన్‌లలో ఒక విధమైన, తన ఆలోచనలకు అనుకూలమైన మనః స్థితిని రష్యా తన రాజకీయ చాతుర్యంతో సృష్టించగల్గింది.

పాశ్చాత్య రాజ్యాలు తనకు దూరం అవుతున్నాయన్న అభిప్రాయం పాకిస్తాన్‌లో కల్గడం రష్యాకు అనుకూల స్థితిని కల్పించింది. చైనాతో సహవాసంతోపాటు, రష్యాకు దూరమవుతూ వస్తున్నట్లు వ్యవహరిస్తే తనకు మేలు జరగవచ్చునన్న పాకిస్తాన్ భావిస్తూ వుండవచ్చు. మరి భారతదేశం విషయం అట్లాకాదు. రష్యాను తనకు దూరం చేసుకుంటే ఏమి ప్రమాదమో వస్తు అభిప్రాయం ఇక్కడ కల్గింది. ఇంత వరకూ కాశ్మీర్ వ్యవహారంలో రష్యా భారత్‌ను బలపరుస్తూ వచ్చింది. ముఖ్యంగా భద్రతా మండలిలో మనకు అనుకూలంగా అనేకసార్లు రష్యా వీటోను ఉపయోగించి వుంది. ఇప్పుడు గనుక రష్యా వైఖరి మారితే కష్టం అన్న భావం భారత దేశంలో ఏర్పడింది. ఆ వైఖరి మారకుండా చూచుకోవలసిన అవసరం భారతదేశానికి ఏర్పడిపోయింది.

ఇప్పుడు భారత్—పాకిస్తాన్ వ్యవహారాలలో చైనా జోక్యం చేసుకుంటూవుండటంకూడా భారతదేశం తాష్కెంట్ మంతనాలకు అంగీకరించవలసిన పరిస్థితి ఏర్పడింది. పాకిస్తాన్ అంగీకారానికి కూడా ఇదే కారణం కావడం—ఒకరు ఇది ఇట్లా అంగీకరించినా, అంగీకరించకపోయినా ఇప్పట గమనించవలసివుంది. భారతదేశంపై పాకిస్తాన్ దురాక్రమణ చేసినప్పుడు చైనా ఆదరవు పూర్తిగా వుంటుందని పాకిస్తాన్ అనుకుంది. కాని ఆ ఆదరవు పట్టి క్రియాశీలతో ముగిసింది. ఇది పాకిస్తాన్‌కు గుణపాఠంలాంటిది. ఆతర్వాతఇండో సీనియాలో జరిగిన ఉదంతంతో పాకిస్తాన్ పూర్తిగా కళ్లు తెరిచి వుంటుంది. ఆ కారణం చేత రష్యాను దూరం చేసుకోవడం మంచిది కాదన్న అభిప్రాయం పాకిస్తాన్‌లో ఏర్పడటం సహజం.

పాకిస్తాన్ భారత్‌పై ప్రారంభం చేసిన యుద్ధాన్ని రష్యా దురాక్రమణక్రింద ఖండించకపోవడం, ఇక్కడ గమనించాలి. ఈ విషయాన్ని గురించి ఆ రోజుల్లో కోసిగిన్ ప్రధాని శ్రీ శాస్త్రికి వ్రాసిన ఒక ఉత్తరంలో ఈ విషయాన్ని గురించి చాలా గట్టిగా వాదించారు. "ప్రస్తుతం పరిస్థితి విషమంగావుంది. అందువల్ల ఇప్పుడు ఈ సంఘర్షణకు కారణాలు ఏమిటి, హేతువులు ఏమిటి అంటూ ఆరాలుతీస్తూ కూర్చుంటే లాభం లేదు. అంతే. ఇందులో తప్పు ఎవరిది అన్నమీమాంస కూడా లాభం లేదు" అని ఆయన వ్రాశారు.

దీనినిబట్టి వ్యక్తం అవుతున్న విషయం ఇది. భారత పాకిస్తాన్‌ల మధ్య వివాదాలకు కారణాలు ఏమైనా కావచ్చు. కాని ఆ రెండుదేశాలూ ముఖాముఖిని కూర్చుని మాట్లాడుకుంటే కొంతవరకు పరిస్థితి పర్దుబాటు కావచ్చు. అందులోను యీ జరిగే చర్చలు ఒకరి ప్రోద్బలంతో, ఈ రెండు రాజ్యాలలోను గాక, వేరే చోట జరుగుతున్నప్పుడు వానికి ఒక విశిష్టత ఏర్పడుతుంది. పైగా ఈ మంతనాలలో రష్యాకు ఆసక్తి లేదని, తటస్థంగా కూర్చుంటుందని అనుకునే అవకాశం కూడా కన్పించదు. ఈ మంతనాలలో కాశ్మీర్ వ్యవహారం ఎంతమాత్రం రాకూడదనుకున్నా, భారతదేశం పాకిస్తాన్‌లమధ్య వున్న ఇతరమైన వివాదాలను గూర్చి మంతనాలు సాగినా, యీ కాశ్మీర్ వ్యవహారం అక్కడ ఎంత అదృశ్యంగా వున్నా, వున్నవని అంటూనే వుంటుంది. ఈ విషయాన్ని అంతా గ్రహించడం ఇక్కడ ముఖ్యం.

విచిత్రం ఏమంటే ఇప్పుడు యీ మంతనాలలో ఒక్క రష్యాకు మాత్రమే ఆసక్తి వున్నదనుకుంటే, మనం పొరబడినవాళ్లం అవుతాము. అమెరికాకు, ఇంకా ఇతర రాజ్యాలకు కూడా యీ తాష్కెంట్ చర్చలలో మహత్తరమైన ఆసక్తివుంది. నిజం చెప్పాలంటే తాష్కెంట్ మంతనాలలో అమెరికా అప్రత్యక్షంగా వుంటూనే వుంటుంది. అదేవిధంగా చైనా. చైనా ఇక్కడ విరోధ శక్తి. రష్యా అమెరికాలు అనుకూల శక్తులు. భారత పాకిస్తాన్‌ల మధ్య సత్సంబంధాలు ఏర్పడాలని కోరడంలో అమెరికాకు పుష్కల కారణాలు, రష్యాకు పుష్కల కారణాలు లేవా వుండవచ్చు. కొంతమంది చెబుతున్నదమ్మబట్టి పాకిస్తాన్‌లో చైనా ప్రాబల్యతతోపాటు, అమెరికాప్రాబల్యాన్నికూడా తగ్గించాలని రష్యా సన్నద్ధమైనదని, అందుకు యీ తాష్కెంట్ సమావేశాన్ని ఆర్థికసహాయానికైనా ప్రక్రియలను గూడా ఉపయోగించుకుంటుందని తెలుస్తున్నది. ఇది నిజం కావచ్చు. కావకపోవచ్చు. కాని అటువంటి అభిప్రాయానికి ఇక్కడ తావుకలిగేలా రష్యా ప్రవర్తనలో మార్పు వస్తుందేమో అంటే, అమెరికా కూడా అటువంటి ప్రయత్నాన్నే తన దృష్టితో కొనసాగించగలదు. పాకిస్తాన్‌లో రష్యా పలుకుబడి పెరుక్కుండా చూడటం అప్పుడు అమెరికాకు లక్ష్యం కావచ్చు. కాని అటు రష్యాకు, ఇటు అమెరికాకు కూడా ముఖ్యమైన అంశాలు ఇక్కడ రెండు వున్నాయి. (1) పాకిస్తాన్‌లో చైనా ప్రాబల్యాన్ని లగ్గించడం (2) భారత పాకిస్తాన్‌ల మధ్య సత్సంబంధాలు ఏర్పడేట్లు చూడటం. ఈ రెండు అంశాలకు వున్న సమీపమైన సంబంధాన్ని గూర్చి వేరుగా చెప్పవలసిన పని లేదు.

ఇంకొక విషయం ఏమంటే, ఇక్కడ యీ రెండు విషయాలకు, ఆగ్నేయ ఆసియాలో శాంతి భద్రతలకు సన్నిహితమైన సంబంధంవుంది. చైనా ఇప్పుడు నూతన విప్లవ ఉద్యమాన్ని అమలు జరుపుతున్నది. అది ఇరుగు పొరుగు రాజ్యాల మధ్య సంపూర్ణంగా, అంతర్విప్లవంగా, కుట్రగా, ప్రభుత్వాలను అవమార్గాలతో కూలద్రోయడంగా, గెరిల్లా యుద్ధాలను తెచ్చిపెట్టడంగా సాగుతున్నది. ఇండోనీసియావంటి దేశాలలో పైస్థాయిలో చైనా పద్ధతి కమ్యూనిస్టులు చేరి ఘోరమైన తిరుగుబాటును తెచ్చి, అధికారాన్ని కైవసం చేసుకోడానికి ప్రయత్నం చేశారు. ఈ 'విప్లవం' సందర్భంగా చైనాకు మిత్రులని అంటూ విపక్షణలేదు. ఆ మైత్రి కూడ "విప్లవం" దృష్టితోనే సాగుతున్నది. అయితే భారత పాకిస్తాన్‌ల వ్యవహారాలలో, అది ప్రత్యక్ష ప్రమేయ సూచకుడా, ఆ పద్ధతిలో కొనసాగుతూ వస్తున్నది. ఈ విధంగా పాకిస్తాన్ కూడ గ్రహించి వున్నదనే అనుకోవలసి వస్తున్నది. కాక చైనాను తన తగాదాలలో వాడుకుందామనే అభిప్రాయమేవుంటే, అది పరిణామ ఆలోచనకాదు. అది చైనా నీతిని గ్రహించి వ్యవహరించడంకాదు. అందుకే ఇప్పుడు, ఏ కారణం చేతనైనా లేనేమి, చైనాను అంటకాగుతున్నట్లున్న పాకిస్తాన్‌ను ఇవతలికి తీయడం ఒక భారత పాకిస్తాన్‌ల మధ్య వివాదాలను సర్దుబాటు చేయడం కోసమేగాక—, ఆసియా ఆసియాలో శాంతి భద్రతల సుస్థితికి కూడా అవసరమైంది. అందుకు రష్యా ఒక యత్నం ప్రారంభించింది. అమెరికా, తక్కిన కారణాలు ఎట్లా వున్నా, అందుకోసమే తాష్కెంట్ సమావేశాన్ని బలపరుస్తున్నది.

ఇప్పుడు ఇట్లా తాష్కెంట్ మంతనాలు భారత్—పాకిస్తాన్‌లమధ్య సత్సంబంధాల సాధన నిమిత్తం జరుగుతూవున్నా, యీ మంతనాల యొక్క పరిధి అంతకన్న విస్తృతమైంది. ఇక్కడ యీ సత్సంబంధాలసాధన ఒక్కటేగాక, ఆసియా ఆసియా ఖండంయొక్క, తద్వారా ఆసియా ప్రపంచంయొక్క శాంతి భద్రతలు ఇమిడివున్నాయి. నిజంగా, చైనా, పాకిస్తాన్‌లు కలిసి భారతదేశంమీద ఎత్తివచ్చాయే అనుకుందాము. అప్పుడు అది భారతదేశం పరిహరించడానికి మాత్రమే పరిమితం అయి వుండదు, శ్రీ కింగ్స్లీమార్టిన్‌ఇటీవల ఒకవ్యాసంవ్రాసారు. భారత పాక్ యుద్ధ సమయంలో బ్రిటిష్ ప్రధాని చేసివున్న ప్రకటనపై ఇట్లా వ్యాఖ్యానించివున్నాడు. "ఆయన (శ్రీ విల్సన్)కు ఒక భయం వేసింది. ఈ యుద్ధాన్ని పొకుగా తీసుకొని చైనా దండయాత్రకు దిగవచ్చునన్న అభిప్రాయం ఆయనకు కల్గింది. అది జరిగితే అమెరికా, ఇంకా ఇతర రాజ్యాలతో కూడా అందులో చేయి చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడేదనీ కూడా ఆయన అనుకుని పుంటారు. ఈ భావం ఆ రోజుల్లో అందరికీ వుంది. ఇప్పుడు కూడా వుంది."

అందుకే భారత పాకిస్తాన్‌లమధ్య సత్సంబంధాల ఆవశ్యకత ఇప్పుడు అధికతరమై కన్పిస్తున్నది. ఇందుకు ఇటు భారతదేశం, అటు పాకిస్తాన్‌ల తోడ్పాటు కూడా అవసరం. ఇక్కడ ఆసియాలో శాంతి అన్న సమస్యఒక్కటేగాక, భారత పాకిస్తాన్‌ల అభివృద్ధి వ్యవహారం కూడా ఇమిడివుంది. రెండు దేశాలు దారిద్ర్యాన్ని, అవిద్యను తర తరాల మాంద్యాన్ని వదుల్చుకొని, త్వరితగతిని అభివృద్ధిని సాధించుకుంటేచేగాని, అధునాతన రాజ్యాలుగా తల ఎత్తుకు తిరగలేవు. ఇప్పటికి 18 సంవత్సరాలుగా సాగుతున్న వివాదాలవల్ల యీ రెండు దేశాలు సాధించగల్గింది ఏమీ కన్పించదు. ఇప్పుడు ఈ కొత్త సంవత్సరంలో ఈ ఉభయ రాజ్యాలు, తమ మధ్య నూతన సహయోగానికోసం కృషి చేసుకోగల్గితే, అంతకంటే కావలసింది లేదు. ఇప్పుడు తాష్కెంట్ సమావేశం అటువంటి కృషికి తగు అవకాశాన్ని కల్గిస్తున్నది.

తాష్కెంట్ సమావేశానికి ముందు ఉభయ దేశాలున్నూ, ఉభయుల పొయుధులు ఉపసంహరణకు సంబంధించిన మంతనాలను ఆమోదించడం ఒక శుభ సూచకం అని చెప్పకతప్పదు.

—ఒక విలేఖరి

"తాష్కెంట్ భారత్‌లో భాగమే!"

ప్రధానిశాస్త్రి ఘనత్రి

న్యూఢిల్లీ, జనవరి 3: భారత్—పాకిస్తాన్ ప్రధానులు సమావేశమైన తాష్కెంట్ నగరం భారత్‌లో భాగమేనని ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ప్రకటించారు. తాష్కెంట్ భారత దేశంలో అవిభాజ్యంగా వున్నట్టి ఉన్నదని అన్నారు

అయితే ఇది ఉన్నత మిత్రులను ఆగ్రహం కల్గించినట్లు కనబడదు. తాష్కెంట్ విషయమై ఎలాంటి వాదన చేయాలనుకోవడం లేదు, ఆ సభలో పాల్గొన్న ఉన్నత అధికారులు కార్యాలయాధ్యక్షులు ఉద్దేశించి అయిన అన్నారు.

తాష్కెంట్‌కు తాను రెండుసార్లుగా వెళుతున్నానని, మొట్టమొదటి సారి కలిగిన సన్నివేశం, అక్కడి గాలి అన్నట్లు ఎలో "ప్రేమ భావాలకు ద్వేషాలు" అంటూ చెప్పారు. ఈ సారి తాను ఒక ప్రత్యేకమైన పని మీద వెళుతున్నందువల్ల వారితోటి కలుసుకోగలనని నేను ఆశిస్తున్నాను అయిన అన్నారు.

ప్రధాని శాస్త్రి యాత్ర సాఫల్యానికి ప్రజల శుభాకాంక్షలు

ఉపరాష్ట్రపతి వివరణ

తిరువనంతపురం, జనవరి 3: ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి దేశంలోని ప్రతి ఒక్కరి శుభాకాంక్షలను అందుకొని తాష్కెంట్ సమావేశానికి వెడుతున్నారని ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ విన్నవించుకున్నారు.

తిరువేంద్రం నగరపాలక సంఘంవారు ఏర్పాటుచేసిన పౌరసన్మాన సభలో డాక్టర్ జాకీర్‌హుస్సేన్ మాట్లాడుతూ, దురాక్రమణ దాడులయిన పొరుగు రాజ్యాలవారితో మనందు మనం రక్షించుకొనడానికి వెనుకాడరాదన్నారు.

భారత ప్రభుత్వ కృషి: గోల్వాల్కర్ విమర్శ

పాకిస్తాన్ దురాక్రమణ చర్యలను, యుద్ధ విరమణ ఉల్లంఘన చర్యలను కొనసాగిస్తుండగా భారతదేశం శాంతికోసం తాష్కెంట్‌లో అన్వేషణ జరపడం అమాయకమని ఆర్.ఎస్.ఎస్. అధినేత శ్రీ ఎం.ఎస్. గోల్వాల్కర్ విన్న కంటత్తాలో విమర్శించారు.

యువజన సంఘటన విజ్ఞప్తి

కలకత్తా, జనవరి 3: భారత, పాకిస్తాన్ మధ్య సత్సంబంధాలు నెలకొనడంకోసం భారత్ ప్రతిపాదించిన విధంగా నిర్బంధ సంధిని కుదుర్చుకొనవలసిదిగా పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌కు భారత జాతీయ కశ్మీర్ యువజన సంఘటన నిన్న విజ్ఞప్తి చేసింది.

"తాష్కెంట్ చారిత్రిక ప్రాధాన్యత

అర్యా!

సోవియట్ ప్రధాని శ్రీ కోసిగిన్ భారత ప్రధాని శ్రీ శాస్త్రిని, పాకిస్తాన్ ప్రెసిడెంట్ శ్రీ అయూబ్‌ఖాన్ ఉభయ దేశాల మధ్య రాజీకుదుర్చుకొనుటకు సోవియట్ భూభాగమునకు ఆహ్వానించిఆచర్చలేతాష్కెంట్‌నుస్థిరీయించుటలో ఈ నగరము నేడి ప్రపంచ దృష్టిని ఆకర్షించింది.

భారత ఉప ఖండములో ఇండియా పాకిస్తాన్‌లు రెండు దేశములుగా విడిపోవుటకు కారణమైనది బ్రిటిష్ సామ్రాజ్యవాదులు విభజించి, పాలించే విధానమే. ఇట్లు ప్రపంచంలోని ఒక సామ్రాజ్య వాద ప్రభుత్వపు కుటిల రాజనీతికి లోనై విడిపోయిన ఏక ఖండములోని రెండు దేశములు యుద్ధములో చిక్కుకొనుట, ఆ రెండు దేశములు బ్రిటిష్ కామన్వెల్త్ దేశములో సభ్యత్వము కల్గియున్నదు వాని మధ్య ఆజ్యము పోయుటకే బ్రిటిష్ రాజనీతి ఉపయోగింపబడినది. అట్టి పరిస్థితులలో

భారతంలో ఆహారం కొరతకు కారణాలు

ప్రజల కొనుగోలు శక్తి పెరుగుదల

ఒకటని అమెరికా పరిశీలన వెల్లడి

న్యూఢిల్లీ జనవరి 2: భారతదేశంలో యిప్పుడు వచ్చిన ఆహారకొరత పంట నష్టమైనందువల్ల కాని లేదా తిలుపరిశుదాయం తగ్గడంవల్ల కాని రాలేదనీ, యీ దేశంప్రజలలో ఆహారపదార్థాల కొనుగోలు శక్తి యెక్కువ కావడమనీ, అమెరికా సహాయాన్ని పురస్కరించుకుని 26 దేశాలలో, 1948, 63 సంవత్సరాల మధ్యవచ్చిన నూర్పులను పరిశీలించగా తేలినట్లు అమెరికా ప్రకటించింది.

ఈ 26 అభివృద్ధి చెందుతున్న దేశాలలోను, 16 దేశాలలో జనాభా, ప్రజల ఆదాయం కూడా సరాసరి 4 నుంచి 6 శాతం రేటు చొప్పున చక్రవడ్డీలో పెరుగుతున్నది.

ఈ 26 దేశాలలోను 7 దేశాలు లాటిన్ అమెరికాదేశాలు. నాలుగు ఆఫ్రికాలోను, నాలుగు ఇరోపాలోను, ఏడు సమీప ప్రాచ్యంలోను ఉన్నాయి. అమెరికాసహాయం చేసే మొత్తంలో 73 శాతం వినియోగం అయ్యే ప్రాంతంలో జరిగిన పరిశోధనలు పై విషయం తెలిసింది. ఈ 26 దేశాల్లోను వ్యవసాయమే ప్రధానంగా గల కార్మికులకు సరాసరి 16 దేశాలలో ఉన్నారు. మిగతావంతులు వ్యవసాయమే వృత్తిగా గలవారు 7 దేశాలలో ఉన్నారు.

భారత్‌లో 63 సంవత్సరంవరకు గల 15 సం. లను పరిశీలించి చూడగా 3.1 శాతం మాత్రం వ్యవసాయోత్పత్తి పెరుగుదల ఉన్నది కాని అవసరం 3.36 శాతం వంతున పెరుగుతున్నది.

ఈ పరిస్థితుల్లో భారత్‌కు ఒకటి రెండు పంట సమ్మం సంవత్సరాలు గనుక వచ్చినట్లయితే ఆ దేశం ఆర్థిక ప్రగతి బాగా దెబ్బతిని వస్తుంది.

భారత్‌పై చైనా ఆరోపణ

పెకింగ్, జనవరి 2: అమెరికా "ప్రచ్ఛన్న కోర" భారత్, చైనా వ్యతిరేక ప్రచారం యెక్కువ చేస్తున్నదని ఆరోపిస్తూ పెకింగ్ నేడొక పత్రం అందజేసింది. చైనా విదేశాంగ శాఖ అందజేసిన యీ పత్రంలో గత మాసంలో భారత్ సమితిలో టిబెట్ ప్రశ్నపై చైనా ప్రజలపై ఆరోపణలకు వినియోగించుకుని చైనా అంతరంగిక వ్యవహారాల్లో జోక్యానికి పూనుకున్నదని పేర్కొనబడ్డది.

పెద్దరేవుగా[illegible] కినాడ అభివృద్ధి

మంత్రి వివరణ

హైదరాబాద్, జనవరి 2: కాకినాడ రేవు అభివృద్ధిని రవాణాశాఖ మంత్రి శ్రీ రఘుపులు ప్రస్తావించి, సహజంగా యీ రేవుకు మంచి లంగరు సౌకర్యాలు ఉన్నాయన్నారు. గోదావరి పడి వత్తిమ ముఖద్వారం పద్ద యిసుక మేట యేసినందున ప్రకృతి సిద్ధమైన గోడ పర్వ డిందని, అక్కడి నుంచి ఒకమైలు మేరకు త్రవ్వితే, హార్బర్ వరకు వోడలు వెళ్లగలదని చెప్పారు.

బైలదిల్ల నుండి రెండుకోట్ల టన్నుల ముడి యినుము ఎగుమతిని కాకినాడ రేవు ద్వారా జరిపించవచ్చునని కలకత్తా సమావేశంలో జాతీయ ఖనిజ వ్యాపార సంస్థ సూచించిందని ఆయన చెప్పారు. బైలదిల్ల నుంచి కూనవరం వరకు రైలుమైనా, కూనవరం నుంచి కాకినాడకు పడిపైనా రవాణా చేస్తారు. ఈ ప్రతిపాదనను అమలు చేస్తే, బైలదిల్ల నుంచి జపాన్‌కు విశాఖ ద్వారా యిప్పుడు జరిగే ముడియినుము ఎగుమతిలో టన్నుకు రు 8 వంతున కూడా ఖర్చు తగ్గుతుంది, ప్రయాణంలో వందమైళ్ల దూరం తగ్గుతుంది. ఈ ప్రతిపాదనను భారత ప్రభుత్వ పరిశీలనకు పంపారు. ఈ సూచనలో తాము పూర్తిగా ఏకీభవిస్తున్నామని శ్రీ రఘుపులు చెప్పారు.

మంత్రి ఇంకా ఇలా చెప్పారు: "కలకత్తా సమావేశంలో కేంద్ర రవాణా శాఖ ప్రత్యామ్నాయ ప్రతిపాదనను కూడా సూచించింది. బైలదిల్లను రైలుమార్గంలో సామరకోట వద్ద గాని, కొప్పూరు వద్ద గాని కలిపి మూడులోను సరాసరి కాకినాడకు పంపవచ్చు. ప్రస్తుతం కాకినాడ రేవులో దుమ లక్షల టన్నుల సరకును నిర్వహించవచ్చును. కాకినాడను పెద్ద రేవుగా అభివృద్ధి చేస్తే, దీనికి రెట్టింపు సరకును నిర్వహించవచ్చు. భద్రం జిల్లా నుంచి 50 మేం టన్నుల ముడి యినుమును, విశాఖపట్టణం పెద్ద భూమి లోని పారిశ్రామికోత్పత్తులను కాకినాడ ద్వారా ఎగుమతి చేయవచ్చు.

"రాష్ట్రంలోని అన్ని పెద్ద రేవులలోను అపార ధాన్యాల దిగుమతితో, సరఫరాకు సంబంధించిన ఏర్పాట్లు కూడ రూపొందిస్తున్నారు. విశాఖపట్టణంలో ఏటా పది లక్షల టన్నులకు పైగా ధాన్యాలను నిర్వహించవలసి ఉంటుంది.

రాష్ట్రంలోని పెద్ద రేవులు పరుగు జాతీయ రహదారులను పెరిగిస్తారు. చిన్న రేవులను కూడ అభివృద్ధి చేయడం జరుగుతుంది.

చైనా రష్యా వర్గాల ఘర్షణ

హవానా సమావేశంలో చైనాకు శృంగ భంగం

హవానా, (క్యూబా), జనవరి 2: ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికన్ ఖండాల సమావేశానికి సన్నాహాలు చేసే సన్నాహక సంఘపు సమావేశంలో నిన్న రష్యా చైనాల వర్గాలు రెండూ తీవ్రంగా ఘర్షణ పడ్డాయి.

సామ్రాజ్యవాదం, వలసవాదం, కొత్త వలసవాదం మొదలైన వాటిపై పోరాటానికి అయారు చేసే నివేదిక ప్రాతిపదికపై యీ రగడ జరిగింది.

చైనా ప్రతినిధి యీ నివేదికపై విమర్శ చేసిన తర్వాత క్యూబా రష్యా తరఫున వాదించింది.

క్యూబా యీ నివేదిక తయారీలో ప్రధాన పాత్ర వహించింది. చైనా యీ నివేదికలో అమెరికా పట్ల చాలా మెత్తగా నున్న వైఖరి అవలంబించినట్లు విమర్శించింది.

"మమ్మల్ని ఎవరూ వాషింగ్టన్‌పై మెత్తని పదాలు, వైఖరిని అవలంబిస్తున్నామని అనకండి"ని క్యూబాధ్యక్షుడు ప్రకటించారు. రష్యన్ వర్గమంతా క్యూబాను బలపరిచింది. చివరికి యీ రాజకీయ నివేదిక యథాతథంగా ఆంగీకరించబడింది. చైనాకు గల 3 రోజులలో యిది రెండవ పరాజయం.

అస్సాంలో ఎరువుల ఫ్యాక్టరీ

నాంగూప్, (అస్సాం), జనవరి 2: నాంగూప్ ఎరువుల ఫ్యాక్టరీకి సంబంధించిన యంత్రాల స్థాపనకు అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా నిన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు. అవాన్మానియాను తయారు చేయడానికి సహజవాయువును ఉపయోగించే మొదటి ఫ్యాక్టరీ మన దేశంలో ఇదే. దీనికి రు 20 కోట్లు ఖర్చు అవుతుంది.

డిసెంబరు 30, 31 తేదీల్లో పాక్ కాల్పులు

న్యూఢిల్లీ, జనవరి 2: లాహోరు రంగంలో అనేక భారత స్థావరాలపై డిసెంబరు 30, 31 తేదీలలో పాకిస్తాన్ దళాలు కాల్పులు జరిపాయి. భారత్, జమ్మూకాశ్మీర్, పంజాబ్, జలాల్‌బాద్, ఫజిల్కా ప్రాంతాలలో యీ కాల్పులు జరిగాయి.

పియాల్‌కోట రంగంలో డిసెంబరు 30వ తేదీన రాంఘర్ సమీపంలో గల పోలీసు చౌకీపై పాక్ దళాలు కాల్పులు జరిపాయి.

జమ్మూ కాశ్మీరులో పూంచ్, గలాలీ, రాజౌరీ, మెంధార్, జాంఘర్, అఖ్నూర్ రంగాలలో డిసెంబరు 30, 31 తేదీలలో పాక్ దళాలు కాల్పులు జరిపాయి.



సూర్యాపేట సమీపాన జరిగిన సభలో ప్రసంగిస్తున్న శ్రీ తోట రామస్వామిగారు 27—12—65 వ తేదీ ఆదివారం జిల్లా సహకార సమ్మేళనం ప్రారంభించారు. జిల్లా బ్యాంకు అధ్యక్షులు శ్రీ కె. వి. మోహనరెడ్డి అధ్యక్షత వహిస్తున్నారు. దృశ్యం. పక్కన చైర్మన్ అప్పారావు సంఘాధ్యక్షులు శ్రీ వి. బయిరెడ్డిగారు, జిల్లా మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు శ్రీ పి. రామాచార్యులు గారు.

ప్రధానితో ఆర్థికమంత్రి

న్యూఢిల్లీ, జనవరి 2: కొత్త ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రమణియం నేడు ప్రధాని శ్రీ శాస్త్రిని ఆయన నివాసపు స్వీకరణగదిలో లోపలికి కలుసుకొన్నారు. అంతకు పూర్వం ఆయన మంత్రిమండలియొక్క ఆర్థిక సంఘ సమావేశంలో పాల్గొన్నారు.

—:o:—

తాష్కెంట్ చర్చలు విచ్ఛిత్తికి చైనా యత్నం

న్యూఢిల్లీ, జనవరి 3: తాష్కెంట్‌చర్చలు ఫలప్రదం అవుతున్న సూచనలు వ్యక్తమైతే, భారత సరిహద్దులో సంఘర్షణను కల్పించడానికి నిత్య కమ్యూనిస్టు చైనా యత్నించ వచ్చునని విశ్వసనీయ వర్గాల్లో అభిప్రాయం తెలుస్తున్నది.

సోవియట్ మధ్యస్థంద్వారా భారత్—పాక్ వివాదాలు పరిష్కారమవకూడదు అనే భావంగా భగ్నంచేయటానికి చైనా యత్నించటం సంభవం.

సరిహద్దులో అట్టి సంఘర్షణ చెలరేగిన పక్షంలో చైనా ఆక్రమణకు పూనుకుంటే అవకాశం వస్తుందని కూడా పూనుకొనే అవకాశం వస్తుందని కూడా ఆ వర్గాలవారు భావిస్తున్నారు.

చైనాలో విస్తృతంగా పర్యటించినప్పుడు ఇటీవల ఢిల్లీకివచ్చిన ఫ్రెంచి ఉన్నతాధికారి ఒకరు చైనా అభిప్రాయాలను ఇక్కడి అధికారులకు వ్యక్తం చేశారు. సరిహద్దులో పరిమితమైన సంఘర్షణ చెలరేగటం సంభవమని ఆయన తెల్పారు.

భారీమిత్తున సమానాలద్వారా అయుధాలను సరఫరాచేసి, పాకిస్తాన్‌లో ఒక డివిజన్ సైన్యానికి కావలసిన శతఘ్నులను అమెరికా సమకూర్చినప్పుడు పాకిస్తాన్ రష్యా మధ్య పత్రిత్వంలో అన్ని సమస్యలను పరిష్కరించుకోవటానికి యత్నించటం చైనాకు పెద్ద దాయకం కాబోదని పరిశీలకులు భావిస్తున్నారు.

తాష్కెంట్ సమావేశం ప్రధాని రాక

శాస్త్రి, అయూబ్‌లకు అంగీకారం

కుదరకపోతే రష్యాచే కొత్త సూచన

తాష్కెంట్, జనవరి 2: భారత పాకిస్తాన్ దేశాల మధ్య శాంతి స్థాపన యత్నంలో సోవియట్ ప్రధాని శ్రీ కోసిగిన్ ఒక ఉన్నత స్థాయి నిపుణుల బృందంతో నేడు తాష్కెంట్ చేరుకొన్నారు. తాష్కెంట్ సమావేశం రష్యన్ మధ్యస్థతతో విజయానికిఒక చక్కని అవకాశం అని యిచ్చుడు భావిస్తున్నారు.

రేపు అయన భారత ప్రధాని శ్రీ శాస్త్రికి, పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌కు స్వాగతం యిస్తారు. సెప్టెంబరులో జరిగిన సాయుధ సంఘర్షణ తరువాత శ్రీ శాస్త్రి, శ్రీ అయూబ్‌లు సంభాషణలు జరుపటం యిదే మొదలు.

'తాష్కెంట్ అభినయక సభ' అని పిలువబడే యీ సమావేశం పంగనామాలు పెడుతుందని ఆయన అన్నారు.

సోవియట్ ప్రభుత్వ అధికారులు వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ, శ్రీ బుజాడియా రాజకీయ పరిస్థితి, "అతి ప్రమాదకరంగా"నే ఉన్నదని పేర్కొన్నారు.

రాజస్థాన్ సరిహద్దుల్లో పాక్ చే సేనల కేంద్రీకరణ

జైపూర్, జనవరి 2: రాజస్థాన్ సరిహద్దు లంటూ పిలిపైన్ సేనలను కేంద్రీకరిస్తున్నట్లు ముఖ్యమంత్రి మోహన్ లాల్ సుఖాడియా ప్రకటించారు.

అయితే మనం సంసిద్ధంగానే ఉన్నామని ఆయన అన్నారు.

సోషలిస్ట్ ప్రభుత్వ అధికారుల వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ, శ్రీ సుఖాడియా రాజస్థాన్ సరిహద్దుల్లో, "అతి ప్రమాదకరంగా"నే ఉన్నదని పేర్కొన్నారు.

క్యూబాకు చైనా బియ్యం ఎగుమతి కోత: కాస్త్రో వెల్లడి

హవానా, జనవరి 3: చైనా, క్యూబాకు బియ్యం సరఫరాలో సగానికి సగం తగ్గించి వేసినదని, ఇందుకు వాణిజ్యం లాభదాయకంగా లేకపోవటమే కారణమని క్యూబా ప్రధాని ఫిడెల్ కాస్త్రో ప్రకటించారు.

'ఇదివరకు 50 వంటలదేశాలు అది కొనుగోలు చేస్తున్నదని ఆయన తెలిపారు.

ప్రధాని శాస్త్రితో హారిమన్ చర్చలు

వియత్నాంపై అమెరికా విధానం వివరణ

న్యూఢిల్లీ, జనవరి 2: అమెరికా అధ్యక్షుడు జాన్సన్ ప్రత్యేక దూత అవెరెల్ హారిమన్ నేటిరాత్రి ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రితో వియత్నాం సమస్యపై సంప్రదింపులు జరిపారు.

వియత్నాంపై అమెరికా దృక్పథాన్ని శాంతి సంప్రదింపులకై జాన్సన్ చేస్తున్న ప్రయత్నాల ద్వారా చేస్తున్న కృషిని ప్రధానికి శ్రీ హారిమన్ వివరించినట్లు తెలుస్తోంది.

వియత్నాం సమస్య శాంతియుతంగా పరిష్కారం కావాలన్న భారతదేశ ఆకాంక్షను శ్రీ శాస్త్రి పునరుద్ఘాటించినట్లు మీరు తెలుస్తున్నది.

ప్రధానితో శ్రీ హారిమన్ చర్చలు సంతృప్తికరమైనవిగా విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్, ప్రధాని కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా. వాషింగ్టన్‌లోని భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ, ఢిల్లీలో అమెరికా రాయబారి శ్రీ బజ్బుల్ లూయి సమయంలో పున్నారు. చర్చలు "చాలా ప్రయోజనాత్మకంగాను, నిర్మాణాత్మకంగాను జరిగాయి"వి శ్రీ హారిమన్ అన్నారు.

రాష్ట్రపతితో హారిమన్ చర్చలు

నేటి మధ్యాహ్నం శ్రీ హారిమన్ రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్‌తో సమావేశమై వియత్నాం సమస్యపై చర్చించారు.

డాక్టర్లకు ఉద్యోగాలు దొరకకపోవచ్చు

హైద్రాబాదులో దంతవైద్యుల మహాసభను ప్రారంభిస్తూ రాష్ట్ర ఆరోగ్యమంత్రి హెచ్చరిక

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 3: రాష్ట్రంలోని వైద్య కళాశాలల్లో ఎక్కువమంది విద్యార్థులకు ప్రవేశం కల్పించడంవల్ల, వైద్య విద్యార్థులందరికీ ఉద్యోగాలు చూపించటం సాధ్యంకాదనీ, వారిలో చాలామంది సొంత ప్రాక్టీసు పెట్టుకోవలసి ఉంటుందనీ, ఆరోగ్యశాఖమంత్రి శ్రీ వై. శివరామప్రసాద్ నేటి ఉదయం ఇక్కడ భారత వైద్య సంఘం వారు 20వ అఖిలభారత దంతవైద్యుల మహాసభకు ప్రారంభోత్సవం జరుపుతూ సూచించారు.

వైద్యవృత్తి ఉచ్చతాదర్శాలకు ఎల్లప్పుడూ బద్ధులై ఉండవలసిందిగా దాక్టర్లను అయన విజ్ఞప్తిచేశారు. దంతవైద్యులకు గల ఉద్యోగావకాశాలను ప్రస్తావించి, నాలుగవ పంచవర్ష ప్రణాళికాకాలంలో వారికి ఇతోధికంగా అట్టి అవకాశాలు అభించగల వన్న విశ్వాసం ఉందని తేజపరిచేటట్లు ప్రసంగించారు.

ఆంధ్రప్రదేశ్‌లోని తపాలా కార్యాలయాలు 1963 సంవత్సరంతో 30 కోట్లకుపైగా తపాలా వస్తువులను బట్వాడా చేశాయి. (వస్తువులను ఇంటికుమందుగు ఉదయత్తరం లోనూ బట్వాడా చేయలేదు.) 12 వేలకు పైగా తపాలా కార్యాలయాలు ఇందు నిమిత్తం పనిచేస్తున్నాయి. ఇవి 66 లక్షల టెలిగ్రాఫ్ వస్తువులు, 13 లక్షలకుపైగా బంగీయుక్తపు పైగా ఇన్‌ఫ్యూర్డ్ బంగీలను) 3 లక్షలు వి.పి.పి.లు కూడా చేరవేశాయి.

రు. 24 కోట్లకుపైగా విలువగల మనీ ఆర్డర్లను బట్వాడాచేశారు. (ఇంతకుముందు ఏ సంవత్సరంలోనూ కూడా ఆంధ్రలో ఇంత పెద్ద ప్రమాణంలో మనియార్డర్లను బట్వాడా జరుగలేదు.)

ప్రజలకు ప్రత్యేకించి గ్రామీణులకు పొదుపు అలవరచేయటం గ్రామీణ తపాలా కార్యాలయాలలో సేవింగ్స్ బ్యాంకు కార్యకలాపాలు ప్రారంభం ఇప్పటికే జరిగింది. దీనిక్రింద అయిదు 5 లక్షలకు పైగా పొదుపు బ్యాంకు ఖాతాలు తెరవబడ్డాయి. దీనిలో మొత్తంలో రు. 65 లక్షల పొదుపులు జమకలిగింది.

తపాలా కార్యాలయం త్వరలో నిర్మాణమవుతుంది, ఈ ప్రతిపాదనను కేంద్రప్రభుత్వం ఇటీవల ఆమోదించింది శ్రీ భగవతి తెలిపారు.

ఉత్తరాలు, రిజిస్ట్రర్డ్ వస్తువులు మొదలైనవాటి బట్వాడాలో జాప్యం నివారించేందుకు బంటుసగరాలలో 16 వాహనాలు కూడా పనిచేస్తాయి.

ఆంధ్రప్రదేశ్‌లోని తపాలా కార్యాలయాలు 1963 సంవత్సరంతో 30 కోట్లకుపైగా తపాలా వస్తువులను బట్వాడా చేశాయి. (వస్తువులను ఇంటికుమందుగు ఉదయత్తరం లోనూ బట్వాడా చేయలేదు.) 12 వేలకు పైగా తపాలా కార్యాలయాలు ఇందు నిమిత్తం పనిచేస్తున్నాయి. ఇవి 66 లక్షల టెలిగ్రాఫ్ వస్తువులు, 13 లక్షలకుపైగా బంగీయుక్తపు పైగా ఇన్‌ఫ్యూర్డ్ బంగీలను) 3 లక్షలు వి.పి.పి.లు కూడా చేరవేశాయి.

రు. 24 కోట్లకుపైగా విలువగల మనీ ఆర్డర్లను బట్వాడాచేశారు. (ఇంతకుముందు ఏ సంవత్సరంలోనూ కూడా ఆంధ్రలో ఇంత పెద్ద ప్రమాణంలో మనియార్డర్లను బట్వాడా జరుగలేదు.)

ప్రజలకు ప్రత్యేకించి గ్రామీణులకు పొదుపు అలవరచేయటం గ్రామీణ తపాలా కార్యాలయాలలో సేవింగ్స్ బ్యాంకు కార్యకలాపాలు ప్రారంభం ఇప్పటికే జరిగింది. దీనిక్రింద అయిదు 5 లక్షలకు పైగా పొదుపు బ్యాంకు ఖాతాలు తెరవబడ్డాయి. దీనిలో మొత్తంలో రు. 65 లక్షల పొదుపులు జమకలిగింది.

ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రయోజనాలు

ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్య

కలకత్తా, జనవరి 2: ప్రజాస్వామ్యవ్యవస్థ ఫలితాలవల్ల ప్రజలకు ప్రయోజనం కల్గించక పోయినట్లయితే, ఏదో అయిపోయిందని, దేశానికి, అది అనుసరిస్తున్న ప్రజాస్వామ్య విధానానికి పరీక్షాకాలం రాగలదని భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. బి. గజేంద్రగడ్కర్ పేర్కొన్నారు.

మహారాష్ట్ర మండలి పిర్యాదు చేసిన సమావేశంలో శ్రీ గజేంద్రగడ్కర్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులను కలుగజేయగలదని ప్రజాస్వామ్య వ్యవస్థ మాత్రమే రాజ్యాంగం క్రింద ప్రభుత్వం హామీ నివ్వగలదని, అయితే ప్రజాస్వామ్యం ప్రయోజనాలను అనుభవించడంలో ప్రతిపౌరుడు ప్రజలకు ఇంకా సమాయత్తం సిద్ధించలేదని అన్నారు.

భారత్-పాక్ సంబంధాల అభివృద్ధికి తొలి మెట్టు

తాష్కెంట్ సమావేశంపై యుగోస్లావ్ అధికారవర్గాల వ్యాఖ్య

బెల్‌గ్రేడ్, జనవరి 3: తాష్కెంట్‌లో శాస్త్రి—అయూబ్ సమావేశంకోసం యుగోస్లావ్ అధికారవర్గాలవారు ఆత్రుతతో ఎదురు చూస్తున్నారని, భారత్—పాకిస్తాన్ సంబంధాలు మామూలుస్థితికి రావడానికి ఈ సమావేశం మొదటిమెట్టు కాగలదన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేస్తున్నారని పి.టి.ఐ. వికేంద్రీకరిస్తున్నారు.

యుగోస్లావ్ ప్రభుత్వం కాశ్మీర్ సమస్యపై భారత్‌కు సిద్ధాంతపరమైన మద్దతును యిచ్చింది. కాశ్మీర్, భారత అంతరంగిక వ్యవహారంగా అది పేర్కొన్నది. అంతేకాకుండా బలప్రయోగానికి దిగిన పాకిస్తాన్‌ను ఖండించింది. భారత్—పాకిస్తాన్ పోరాటం సమయంలో చైనా, ఇండోనేషియా, ఇరాన్, టర్కీలు జోక్యం చేసుకోవడంపట్ల విచారించింది. ఉపఖండంలో శాంతి పరిరక్షణకు భారత్—పాక్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని యుగోస్లావియా అభిప్రాయపడుతోంది.

కాశ్మీర్, ఉభయ దేశాల మధ్య ప్రధాన మైన వివాదంగా వుందని, ఈ సమస్యను ఇటీవల మజ్యయ్యశ్రీ శాస్త్రి, అయూబ్‌ఖాన్‌లు పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని కనుగొనగలరని యుగోస్లావియా అధికారులు ఆశిస్తున్నారు.

కాశ్మీర్ సమస్యపై అమెరికా, బ్రిటన్‌ల మధ్యవర్తిత్వంవల్ల సత్ఫలితాలు సిద్ధించ లేకపోవటం వారు అర్థంచేసుకున్నారు. కాని రష్యా ప్రధాని కోసిగిన్ సిఆటోతోనూ మధ్యవర్తి అయినందువల్ల రష్యా మధ్యవర్తిత్వం చాలా ప్రయోజనాన్ని కల్గించవచ్చునని వారు భావిస్తున్నారు.

భారత్—పాకిస్తాన్ వివాదంపై రష్యా, అమెరికా పైకి ఒకే తీరుగా సుంజడంవల్ల, ఆ వివాదాలు శాంతి పరిష్కారాన్ని కనుగొనేందుకు ప్రయత్నించడానికి అగిన సమయమని వీరు అంటున్నారు.

శాస్త్రి, అయూబ్‌ల లాంటి సమావేశంలో కాశ్మీర్ సమస్యను అత్యుత్తమైన పరిష్కారమార్గం కనుగొనబడుతుందనీ, వారు ఉభయులు రాజకీయజ్ఞులనీ అనుకుంటే చదం లేదు, కాని భారత్—పాకిస్తాన్ పోరాటం ఫలితంగా ఉత్పన్నమైన సమస్యలను గురించి ఈ సమావేశంలో చర్చించాలని తాము అనుకొంటున్నామని, అది జరిగినట్లయితే ఆ తర్వాత అనేకమైన అధికారుల సభలు జరుగుతున్నాయని, వాటిఫలితంగా కాశ్మీర్‌నుంచి పెద్ద సమస్యలు పరిష్కారం కావచ్చునని వారు వివరించారు.

చైనాప్రత్యేక ప్రతినిధి ఛోయెన్‌లై పుంచారు చెప్పారు.

పెలికమ్యూనికేషన్‌లను ఆధునికంచే సే చర్యలు

కేంద్ర ఉపమంత్రి వెల్లడి: జంటనగరాలకు త్వరలో సంచార తపాలా కార్యాలయాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 3: దేశంలో పెలికమ్యూనికేషన్ సదుపాయాలను అత్యంత లభ్యమవుతాయని, సమర్థవంతంగాను అభివృద్ధి సరిచేయడానికి, తంతితపాలాశాఖ చర్యలు తీసుకుంటున్నట్లు, కేంద్రప్రభుత్వ కమ్యూనికేషన్ ఉపమంత్రి శ్రీ టి. భగవతి తెల్పారు. ఇక్కడ మహాజెన్లో కోయాక్సియల్ కేబుల్ సిస్టమ్, మైక్రో వేవ్ సిస్టమ్ ప్రవేశపెట్టడం జరుగుతుందని కూడా ఆయన చెప్పారు.

సమీప భవిష్యత్తులో ప్రధానంగా నార్త్ ప్రదేశాలు జరిగేందుకు ప్రయత్నంలో పెద్ద నెట్‌వర్కుగా కమ్యూనికేషన్ సిస్టమ్సు, నార్త—సౌత్ కోయాక్సియల్ కేబుల్ సిస్టమ్సు ప్రవేశపెట్టడం జరుగుతుందని, ఇవి సింగపూర్, భారతదేశాలను అనుసంధానిస్తాయి కూడా కేంద్ర ఉపమంత్రి ఈ ఉదయం ఇక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో తెలియజేశారు.

ఇటీవల సంవత్సరాలలో తంతి, టెలిఫోన్, శాఖ నిర్వహణ ఖర్చులు విపరీతంగా పెరిగి పోయాయనీ, ఈ విషయంపై ఒక పరిష్కార మార్గం కనుగొనేందుకు తపాలా శాఖ కృషి చేస్తోందని, శ్రీ భగవతి చెప్పారు. మైక్రో వేవ్ సిస్టమ్ (రేడియో సమాచారాలు మూడు సంవత్సరాలలో హైదరాబాద్ సమీపాన్ని పూనాలో ఖరారు జరుగుతుందట.

జంటనగరాలలో మొట్టమొదటి సంచార తపాలా కార్యాలయం త్వరలో నిర్మాణమవుతుంది, ఈ ప్రతిపాదనను కేంద్రప్రభుత్వం ఇటీవల ఆమోదించిందని శ్రీ భగవతి తెలిపారు.

ఉత్తరాలు, రిజిస్ట్రర్డ్ వస్తువులు మొదలైనవాటి బట్వాడాలో జాప్యం నివారించేందుకు జంటనగరాలలో 16 వాహనాలు కూడా పనిచేస్తాయి.

కలకత్తా - మద్రాసు మధ్య కారవెల్లి విమానప్రయాణాలు

మద్రాసు, జనవరి 3: కలకత్తా—మదురై మధ్యలోనూ, కారవెల్లి విమానాలు ప్రవేశపెట్టడానికి, ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ నిర్ణయించింది.

50 గుండ్లు మరియు పిస్టోల్

ఇవి చాలా అందమైన ఫ్యాషన్ వస్తువులు. ఇవి మీ ఇష్టమైన రివాల్వర్, పిస్టల్ లాగా ఉపయోగపడతాయి. 50 గుండ్లు కలిగిన పిస్టోల్ ధర రు. 50 మాత్రమే. పిస్టోల్ లో ఉపయోగించే గుండ్లు రు. 10 కు 100 చొప్పున లభ్యమవుతాయి. ఇవి పిల్లలకు మరియు పెద్దలకు కూడా ఉపయోగపడతాయి. ఇవి ఎక్కువ దూరం వెళ్లి పనిచేస్తాయి. ఇవి ఎక్కువ శబ్దం చేస్త

ఐదవ ఉక్కుకర్మాగారం ఉత్పత్తిస్తోమతతగ్గింపు

కేంద్ర ఉక్కు మంత్రిత్వశాఖ ఆలోచన : ఫిబ్రవరి నెలాఖరుకు స్థలనిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 2 ముందల్లో అనుకున్న దాని కంటే తక్కువ ఉత్పత్తి స్తోమతతో ఐదవ ఉక్కు కర్మాగారమును స్థాపించాలని కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈ కర్మాగారమును ఎక్కడ స్థాపించేది ఫిబ్రవరి ఆఖరుకు నిర్ణయించడము జరుగుతుందని కూడా తెలుస్తున్నది. 15 లక్షల టన్నుల ఉత్పత్తి స్తోమతతో ఐదవ ఉక్కు కర్మాగారమును నెలకొల్పాలని ఇదివరకే అనుకున్నారు. ఇప్పుడు 7½వ లక్షల టన్నుల మొదలుకొని 10 లక్షల టన్నులవరకు ఉత్పత్తి స్తోమతతో ఈ కర్మాగారమును నెలకొల్పాలని యోచిస్తున్నట్లు తెలుస్తున్నది. ఇప్పుడు లక్షల టన్నుల ఉత్పత్తి స్తోమతతో నాలుగు కర్మాగారములు నడుస్తున్నవి. వీటి ఉత్పత్తి ఈ సంవత్సరాంతానికి 40—50 లక్షల టన్నులకు తక్కువ ఉండరాదని అత్యంత లాభదాయకమైన గనిష్ఠ స్థాయిని [illegible] రెండు లేక మూడు దశల లోనే అందుకోవాలని కేంద్ర ఉక్కుమంత్రిత్వశాఖ నిర్ణయించింది.

ఐదవ ఉక్కుకర్మాగారమును ఏ ప్రదేశంలో నెలకొల్పాలన్న విషయంలో నిర్ణయం చాలా సార్లు వాయిదాపడింది. ఇందుకు వివిధ రాజకీయ, ఆర్థికపరిస్థితులు కారణమని తెలుస్తున్నది.

అయితే ప్రభుత్వము స్పష్టంగా నిర్ణయించినట్టున్నదట్టున్నట్టు, ఉక్కుకర్మాగారమును ఎక్కడ స్థాపించాలన్న విషయము పార్లమెంట్ బడ్జెట్ సమావేశ కాలములో, అనగా ఫిబ్రవరి ఆఖరుకు నిర్ణయము కావచ్చునని తెలుస్తున్నది.

ఐదవ ఉక్కుకర్మాగారం, మద్రాసు రాష్ట్రములో మిగిలిన ఉక్కుకర్మాగారము, హోస్పేట్‌లో టుక్కుభద్రము కర్మాగారముల నిర్మాణమును ఒకేసారి చేపట్టాలని ఉక్కు మంత్రిత్వశాఖ ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. హోస్పేట్‌లో నెలకొల్పే టుక్కు భద్రము కర్మాగారమును దిగిలిలా ప్రభుత్వరంగములో 6 వ కర్మాగారముగా అభివృద్ధి చేయడము జరుగుతుందని తెలుస్తున్నది.

ఇది ఇలా ఉండగా, హోస్పేట్‌లో ఐదవ ఉక్కుకర్మాగారమును స్థాపిస్తే, హోస్పేట్ ప్రాంతములో సమగ్రంగా అభివృద్ధి చెయ్యదగ్గ మంచి రకం ఖనిజము అదేచోట టాయంత ఉత్పత్తి అగా పెంచేందుకు దోహదం కాగలదని మైసూరు ఉక్కుపరిశ్రమలు కేంద్ర ప్రభుత్వానికి విన్నవించాయి.

దేశరక్షణకు అనుకూలమైన పారిశ్రామిక కార్యక్రమమును సరిగా నిర్వహించేందుకు హోస్పేట్‌లో ఐదవ ఉక్కు కర్మాగారమును స్థాపించడం అవసరమని కూడా వాదిస్తున్నారు.

క్షామ నివారణకు ప్రభుత్వ చర్యలు

సరైవల్లి సభలో ముఖ్యమంత్రి వివరణ

కర్నూలు, జనవరి 2 : క్షామ నివారణకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకున్నదని, అందుబాటికి వాటివల్ల సహాయం చేయనందుకే పాయింటుకు విరామంగానే ఉండి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ ద్వారపు పరిస్థితులు మారాలంగా అయ్యుండలేదు ఎమర్జెన్సీ టన్ను ప్రజల పట్ల పాటుపడాలి వస్తే పరిచారు. ఆయన ఇలా అన్నారు : గత ఏడాది మాత్రమే కరువు లక్షణాలు మనలను పీడిస్తుంది. ఎప్పుడూ మంచి వానాన్నాన సాగర్ నీరు ఈ ప్రాంతం భూములు ప్రవహించి సస్యశ్యామలం చేయగలదన్న నమ్మకం ప్రతివారికి కలుగుతున్నది. పశ్చిమ సానికి కూడా తగిన పనులు కల్పించడం జరిగింది.

"నీటిపారుదలకు అనుకూలంగా భూములు మరమ్మతులు చేసుకొనేవారికి బ్యాంకు ద్వారా రైతులకు ఇవ్వ రుణాలలో ఇచ్చిన సొమ్ము భూములపై వెచ్చించి భూములను నీటి వనరులకు అనుకూలంగా చేసుకోవాలి. తద్వారా అధిక పంటలు పండించి మన రాష్ట్రమునకు ఉన్న "అన్నపూర్ణ" అనే పేరును సార్థకం చేయగలరని ఆశిస్తున్నాను" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, వ్యవసాయ నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి గారలు 30వ తేదీన ఇక్కడకు వచ్చారు. శ్రీ వేణుగోపాలస్వామి కోవెల సందర్శించారు. అనంతరం నాయకులను పూలగేంపుగా భూమిశిస్తా బ్యాంకు వద్దకు తీసుకు వెళ్లారు.

భూమిశిస్తా బ్యాంకు భవనానికి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి శంకు స్థాపన చేశారు. అనంతరం బాలికోన్నత పాఠశాల వద్ద సభ జరిగింది.

తాలూకా, మండల కాంగ్రెస్ సంఘాలు, భూమి తనఖా బ్యాంకు అధ్యక్షులు శ్రీ బైకం శ్రీ రామరెడ్డి, సర్వశ్రీ నెలకుదాటి వెంకట్రావు, ఎర్రెడ్డి నాగిరెడ్డి, సీతారామశాస్త్రి, చందోలు కవి, దేవియల్ ప్రభృతులు స్వాగత వక్తలు మాట్లాడారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ జిల్లాలో ఏర్పడిన క్షామ పరిస్థితులను వివరించారు. నీటి పారుదలకు భూములను అనుకూలంగా చేసుకొనుటకు రైతులకు మంజూరు చేసిన సొమ్ము ఎంతో మేలు పడగలదని, దాని సద్వినియోగం వారుకొని భూములను సస్యశ్యామలం చేయగలరని ఆశాభావం వ్యక్తపరిచారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి ప్రసంగిస్తూ కాంగ్రెస్‌లో కూడా అనేక మంది కులమత వర్గాలు రెచ్చగొట్టి ప్రజల మనోభిప్రాయాలను తమ వైపు త్రిప్పుకొనజాలని ప్రయత్నించడం విడనాడవన్నారు. ఇంతమాత్రాన కాంగ్రెస్ పార్టీకి కలుగబోయే నష్టం ఏమీ ఉండదని, అయిన అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అనుగుణంగా నడచి దేశాభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు.

పంచాయితీ ఉపాధ్యక్షులు శ్రీ కె. రామలు వందన సమర్పణ చేశారు. అనంతరం మంత్రి బృందం సాయంత్రం సేవా సదనమునకు వెళ్లి అక్కడ జరుగుతున్న కృషిని తిలకించారు.

అఖిల భారత జనసంఘ పార్టీ అధ్యక్షుడు శ్రీ బచ్‌రాజ్‌వ్యాస్ హైదరాబాదు వచ్చినప్పుడు కాచిగూడా రైల్వేస్టేషనులో స్వాగతమిస్తున్న రాష్ట్ర జనసంఘ నాయకులు శ్రీ ఎ. లక్ష్మీనారాయణ ప్రభృతులు.

అగ్నిప్రమాదంలో తల్లి, పసిబిడ్డ ఆహుతి

గొల్లలపేటలో దుర్ఘటన : 30 పూరిండ్లు దగ్ధం

పిఠాపురం, జనవరి 2 : ఈ తాలూకాలోని గొల్లలపేట గ్రామంలో డిసెంబరు 29 వ తేదీ రాత్రి 7 గంటలకు అగ్నిప్రమాదం సంభవించి, బహుమోజులక్షితం పుట్టిన పసిబిడ్డ, 30 సంవత్సరాల వయస్సుగల తల్లి దుర్మరణం పాలయ్యారు.

ఈ ప్రమాదంలో 30 పూరిండ్లు దగ్ధమయ్యాయని కూడా తెలిసింది.

———:o:———

కైకరంలో 28 ఇళ్లు పరశురామప్రీతి

రు. 25 వేలు ఆస్తి నష్టం : 77 కుటుంబాలకు దెబ్బ

కైకరం, జనవరి 2 : గత నెల 27వ తేదీ సాయంత్రం ఈ గ్రామంలో అగ్ని ప్రమాదం సంభవించి 28 ఇళ్లు దగ్ధమయ్యాయి. సుమారు రు. 25 వేలు నష్టం అయి ఉంటుందని అంచనా. 77 కుటుంబాల వారు నిరాశ్రయులయ్యారు.

బాధితులు చేలుబట్టి జీవించే పేద ప్రజలు. గ్రామస్థులు వీరికి భోజన సదుపాయాలు కలిగిస్తున్నారు. గ్రామాధికారులు, భీమడోలు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ నష్టం వివరాలు సేకరించి ప్రభుత్వానికి తెలిపారు.

రంజీట్రోఫీ క్రికెట్ : ఆంధ్రపై అయిదు వికెట్లు తేడాతో కేరళ గెలుపు

విశాఖపట్నం, జనవరి 3 : దక్షిణమండలం రంజీట్రోఫీ క్రికెట్ పోటీలో కేరళ జట్టు నేడు ఆంధ్ర జట్టును అయిదు వికెట్ల తేడాతో ఓడించింది. ఆంధ్ర, కేరళ జట్టు మధ్య ఇక్కడకు సమీపంలోని ఏలూరులో జరుగుతున్న దక్షిణమండలం రంజీట్రోఫీ క్రికెట్‌పోటీలో రెండవరోజున నిన్న ఆంధ్ర జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో 117 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ తర్వాత కేరళ జట్టు రెండవఇన్నింగ్స్‌ను ప్రారంభించి నిన్నటి ఆటను ముగించేసమయానికి మూడు వికెట్లనష్టానికి అయిదుపరుగులు మాత్రమే తీయగలిగింది.

మొదటి ఇన్నింగ్స్‌లో ఆంధ్రకు 183 పరుగులు, కేరళకు 179 పరుగులు లభించాయి.

183 పరుగులకు మద్రాసు ఆలౌట్

మద్రాసు, జనవరి 3 : మద్రాసు, హైదరాబాద్ జట్లమధ్య ఇక్కడ జరుగుతున్న దక్షిణమండలం రంజీట్రోఫీ క్రికెట్ పోటీలో నేడు భోజనవిరామసమయానికి మద్రాసు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 183 పరుగులకు ఆలౌట్ అయింది. హైదరాబాద్‌జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 306 పరుగులు సాధించింది.

ఆంధ్ర రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘ 27 వ వార్షిక సభ

విజయవాడ, జనవరి 2 : ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగుల సంఘ 27 వ వార్షిక మహాసభ ఈ 9 వ తేదీన విజయవాడలోని రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో మధ్యాహ్నం 3 గంటలకు, రెవిన్యూ మంత్రి శ్రీ మాలల రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరుగుతుంది.

కృష్ణా జిల్లా ప్రణాళికాగోష్ఠి

బందరు, జనవరి 3 : కృష్ణాజిల్లా భారత్ సేవక్ సమాజ్ ఆధ్వర్యాన బందరులో ఈ నెల 5, 6, 7 తేదీలలో జిల్లాస్థాయి ప్రణాళికా గోష్ఠి జరుగుతుంది. కేంద్ర కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య అధ్యక్షత వహిస్తారని, మంత్రి భుజంగయ్య ప్రారంభోత్సవం చేస్తారని సేవాసమాజ్ అధ్యక్షుడు శ్రీ టి. బాలకోటేశ్వరరావుగారు ప్రకటించారు.

తెలుగులో పిహెచ్. డి.

వాల్తేరు, జనవరి 2 : "శ్రీనాథుడు, చారిత్రకము, లంగ్రీకరణము" అన్న విషయమై పరిశోధనాత్మకం సమర్పించిన శ్రీ కె. శ్రీరామమూర్తి తెలుగులో పి హెచ్. డి. డిగ్రీకి అర్హత పొందినట్లు ఆంధ్రవిశ్వవిద్యాలయం సిండికేట్ ప్రకటించింది.

ఆస్ట్రేలియాకు ఒక వికెట్‌కు 131 పరుగులు

మెల్బోర్న్, జనవరి 3 : ఇంగ్లాండ్‌తో ఇక్కడ జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్టులో ఆస్ట్రేలియా నేడు ఆటముగిసే సమయానికి రెండవ ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ నష్టానికి 131 పరుగులు తీసింది. వర్షంవల్ల టీ విరామ సమయానంతరం ఆట నిలిచిపోయింది.

అంతకుముందు ఇంగ్లాండ్‌జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 558 పరుగులు తీసింది. ఆస్ట్రేలియాకు మొదటి ఇన్నింగ్స్‌లో 358 పరుగులు లభించాయి.

స్కోరు వివరాలు : ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్—(శనివారంనాటికి 7 వికెట్లకు 516 పరుగులు). పార్క్స్—71, టిట్మస్—56, అలెన్—2, జోన్స్—1, అదనపు పరుగులు—11, మొత్తం—558.

ఆస్ట్రేలియా రెండవ ఇన్నింగ్స్—లారీ (నాట్‌అవుట్)—61, సింప్సన్—67, కౌపర్ (నాట్‌అవుట్)—1, అదనపు పరుగులు—2 మొత్తం—131.

ఫైనల్స్‌లో ఉస్మానియా, బెంగుళూరు జట్లకు పోటీ

బెంగుళూరు, జనవరి 3 : ఇక్కడ జరుగుతున్న దక్షిణమండలం అంతర్విశ్వవిద్యాలయ క్రికెట్‌పోటీలో ఉస్మానియా, బెంగుళూరు జట్లకు ఫైనల్స్‌లో పోటీపడే అవకాశాలు కన్పిస్తున్నాయి.

మొదటి సెమీఫైనల్స్‌పోటీలో ఉస్మానియాజట్టు 567 పరుగులు తీసింది. ఆ జట్టులో ఆడుతున్న మద్రాసుజట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 147 పరుగులను సాధించింది. రెండవ ఇన్నింగ్స్‌లో నిన్న ఆట ముగిసేసమయానికి 42 పరుగులు తీసింది.

మరొక సెమీఫైనల్స్ పోటీలో సింహళం జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 350 పరుగులను చేసింది. దీనిలో ఆడుతున్న బెంగుళూరు జట్టు మూడు వికెట్ల నష్టానికి 547 పరుగులను సాధించింది.

రు 4 వేల నగలు అపహరణ

తాడేపల్లిగూడెం పోలీసులచే పట్టివేత : ఇద్దరి అరెస్టు

తాడేపల్లిగూడెం, జనవరి 2 : దుగ్గిళ్ల వాస్తవ్యుడు శ్రీ ముసుగు నరసింహారావుగారి ఇంట్లో డిసెంబర్ 22వ తేదీ రాత్రి అపహరించబడిన రు. 4,400 విలువచేసే బంగారు నగలు పోలీసులకు దొరుకుతాయి. ఈ సంబంధంలో పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. రామచంద్రరావు, సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం.ఎ. రహీమ్ తోడ్పాటులో కొట్టిన జూబ్యనారాణయ, ముసుగు లక్ష్మీ నరసింహారావ్యులు అనేవారి అరెస్టు చేశారు.

విచారణ జరుగుతోంది.

నిరాడంబరంగా రిపబ్లిక్ దినోత్సవకార్యక్రమాలు

న్యూఢిల్లీ, జనవరి 2 : ఈ సంవత్సరం రిపబ్లిక్ ఉత్సవాలను ప్రభుత్వం అత్యంత నిరాడంబరంగా జరుపుతుంది. అయితే "జనవరి 26 లక్ష్యము"(రిపబ్లిక్)నుండి తీర్మానిస్తారు.

పదివేలమంది సాయుధ దళాలు, ఎన్. సి. సి. పెరేడులు. స్త్రీలు, పురుషులు, పిల్లలు, వృద్ధులు, గాయకులు, నర్తకులు, ఆకర్షణీయమైన పెరేడు ఉద్యోగులు, మాజీ సైనికులు ఈ సంవత్సరం రిపబ్లిక్‌పోల్సవ ప్రధాన అంశాలు. ఈ సంవత్సరం ప్రదర్శనలు ప్రారంభమవుతాయి. ఈ సంవత్సరం ప్రధాన ప్రదర్శనోత్సవం జరుగుతుంది. ఈ ఉత్సవంలో రాష్ట్రపతి పిలుపుకు అశోకచక్ర బహుమతి పొంది, వీరుడైన పులంక రింగువాని తాలూరు వారికి బహుమతులను అందజేస్తారు.

ప్రదర్శనం ప్రధాన విషయాలు నిలువ ఎగరి పుంటుంది. ధీర్ల, రాజస్థాన్, ప్రాంత జ.ఎ.సి. మేజర్ జనరల్ డి.ఎ.ఎస్. రాజవాడే ప్రదర్శనములకు నిర్వాహకులుగా వుంటారు.

జనవరి 23, 24 తేదీలలో ఎర్రకోటలో కవిసమ్మేళనం, ఉర్దూముషాయిరాలు జరుగుతాయి. జనవరి 25 ఆకాశవాణి అఖిల భారతీయ కవిసభ, జాతీయ నిర్మాణ గీత, గానములు జరుపుతారు.

జనవరి 27, 28 తేదీలలో జానపద నృత్య ఉత్సవం జాతీయస్టేడియంలో జరుగుతుంది.

సభలు సమావేశాలు

"ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో పరిశ్రమల కార్మికులు—యజమానులకు మధ్య ఉండవలసిన సంబంధాలు" గూర్చి, ఆంధ్ర ప్రదేశ్ పరిశ్రమల యజమానుల సమాఖ్య, గుంటూరు రోటరీక్లబ్ సహకారంతో ఆధ్వర్యాన గుంటూరు ఎ. సి. హాలులో (పిండూ కళాశాల) ఏర్పాటుకావుచున్నట్లు కేంద్ర కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఈ 7 వ తేదీ ఉదయం ప్రారంభోత్సవం జరుపుతారు. రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ జి. వి. గురుమూర్తి అధ్యక్షత వహిస్తారు.

* * *

గుంటూరు రోటరీక్లబ్ అధ్యక్షుడు శ్రీ జి. పుల్లారావు ఈ 4 వ తేదీన తెనాలిలో రోటరీక్లబ్ ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి దీనికు ప్రారంభోత్సవం జరుపుతారు. తెనాలి వైశ్యసంఘం భవనంలో 4 వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఈ కార్యక్రమం ఏర్పాటు అవుతుంది.

* * *

విజయవాడ, జనవరి 2 : ఆంధ్రప్రదేశ్ తొమ్మిదవ దివ్యజీవనమహోత్సవ ఈనెల 8, 9, 10 తేదీలలో శ్రీ స్వామి చిదానంద సరస్వతీజీ మహారాజ అధ్యక్షతన విజయవాడ లైట్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో జరుగుతుంది.

తెలుసుకోదగ్గవి

పుస్తకంలో మీరు వెంటనే తెలుసుకోదగ్గ అనేక అద్భుత విషయాలున్నాయి అన్ని మంచి యింగ్లీషు పత్రికలు, పుస్తకాలు ఒక సంవత్సరమంగా చదివి, వాటిలో ఆర్టికిల్స్ ఆధారంగా, అనుభవాన్ని బట్టి, ఎప్పుడు మీ అనేక గొప్పవిషయాలు పరీక్షించుటలో యువజనులు పద నామాన్య జనులలో ఎంతో అనుభవ ఆనందాలను దీర్ఘకాలపాటు కాలక్రమంగా చదివినవారలో భాగంగలరు. అసలు ధర రు. 10 అయినప్పటికీ దేశీనేత ప్రచురణలు పరిశీలించి, ఆంధ్రకు వెంటనే ప్రాసి తెప్పించుకొనేవారికి పి పి పోస్టు ఖర్చులతో సహా రూ. 5 లకే పంపబడుచున్నది.

** ఆకాశవాణి **

[తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7.]
ఆంగ్లంలో వార్తలు: ఉ॥8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.

బుధవారం; జనవరి 5

హైదరాబాద్ -ఎ

(405.4 మీ)

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 దేశభక్తి పాటలు 7.30 ఏ. మద్దులేటప్ప 7.45 తబ్లా 8.15 సంకీర్తనం 8.30 వయొలిన్.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళామజాలం 2.20 లఘ్లా.

సా. 5.30 స్థానిక ప్రకటనలు 6.15 ప్రాంతీయవార్తలు 6.30 వ్యవసాయిక విషయాలు 7.15 ధ్రుప 7.25 సంఖ్య ప్రకటనలు 7.30 చిత్రగీతం 7.45 ప్రసంగం 8.00 "రెండు రెళ్ళు మూడు" 8.30 పగం సంగీత 9.45 తబ్లా 10.35 జనగణమన.

హైదరాబాద్ - బి

కడప (265.5 మీ)
విశాఖపట్నం (322.6 మీ)

సా. 5.30 నుండి రా. 9.30 వరకు.

(89.42 మీ)

ఉ. 6.30 ఎ వరె 8.00 ఎ వరె 11.45 ఎ. మద్దులేటప్ప.

మ. 12.30 ఎ వరె 2.00 ఎ. మద్దులేటప్ప.

సా. 5.30 ఎ వరె 7.15 ఎ వరె 9.45 వయొలిన్ 10.35 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 లలితసంగీతం 7.30 సంగీత శకలం 7.45 వేణువు 8.30 హైదరాబాద్ వరె.

మ. 12.15 వార్తలు — వ్యాఖ్యలు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 హైదరాబాద్‌వరె 6.05 వాద్యబృందం 6.25 ప్రస్తుతాంశం 6.30 వ్యవసాయిక విషయాలు 7.15 ధ్రుప 7.25 సంఖ్య ప్రకటనలు 7.30 శకల వ్యాయామము 7.40 ఈ మధ్యపాట 7.45 వాద్యబృందం 8.00 నాటిక 8.30 ఫిల్మ్‌సంగీతం 9.45 అప్పుడప్పుడు 10.35 జనగణమన.

మద్రాస్ -ఎ

(416.7 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.05 మయూరవల్లి, కౌశల్య 6.45 తుదిప్పాడలగర్ 6.55 వీణ, గోటువాద్యం 7.00 తిరుప్పావైతిరువెంబావై 7.15 త. వా. 8.15 వయొలిన్ త్రయము 9.00 చిత్రగానం 9.30 మయూరవల్లి, కౌశల్య 10.30 వివిధ భారతిరే 11.55 ప్రాంతీయ సెయిదిగల్

మ. 12.00 కార్మికుల కార్యక్రమము 12.30 సంస్కృత పాఠం 12.40 పాఠశాలకు 1.00 వెణ్ణులగం 1.40 వాద్యగోష్ఠి 1.50 గీతమంజరి 2.00 త. వా. 2.10 వేణువు 2.30 వివిధభారతిరే.

సా. 5.30 వయొలిన్ 6.20 గీతమంజరి 6.45 రూపకం 7.00 చిత్రగానం 7.15 త. వా. 7.30 వ్యవసాయదారులకు 8.00 నాటిక 8.15 రేడియో వార్తావాహిని 8.30 శ్రోతలు కోరినపాటలు 9.15 ప్రసంగం 9.30 కొత్తపాటలు 9.45 మధురగీతం 10.40 నాదస్వరం 12.00 జనగణమన.

మద్రాస్ బి

(211.3 మీ)

6.30 వందేమాతరం 6.35 ఎ వరె 6.45 ఎ వరె 7.15 సంగీతమంజరి 7.30 ఎ వరె.

మ. 12.30 ఎ వరె 1.00 పాశ్చాత్య సంగీతం 2.00 మధురగీతం.

సా. 5.30 పాశ్చాత్యసంగీతం 6.05 ఎ వరె 6.20 స్థానిక ప్రకటనలు 6.40 వయొలిన్ 7.15 చిత్రగానం 7.30 గీత మాలిక 8.00 "రెండు రెళ్ళు మూడు" 8.30 వాద్యగోష్ఠి 9.45 ఎ వరె 10.35 జనగణమన.

ఐదవ మదింపు ఫలితాలు ఎల్. ఐ. సి. మరల అధిక బోనసులు ప్రకటించుచున్నది

బోనసు వివరములు

పూర్తి జీవిత భీమా
రూ. 20·00
వెయ్యికి సాలుకి

ఎండోమెంటు భీమాలు
రూ. 16·00
వెయ్యికి సాలుకి

ఐదవ మదింపును గురించిన బోనసు విషయమై తెలియజేయు పత్రాలు పట్టాదారులకు సంపబడుచున్నవి.

1965 మార్చి 31వ తేదీ నాటికి తమ ఆస్తి అప్పుల ఐదవ మదింపు ఫలితాలను ప్రకటించుటకు ది లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంతసించుచున్నది.

మదింపు వలన మొత్తము రూ. 62. 03 కోట్లు లాభము వచ్చిందని తెలిసింది. దానిలో రూ. 58. 93 కోట్లు బోనసు పొందు పట్టాదారులకు కేటాయించగా రూ. 3. 10 కోట్లు ప్రభుత్వానికి వాటాగా చెందుతుంది.

పూర్వపు ఇన్సూరెన్స్ కంపెనీల, లాభాలతో కూడిన పట్టాలు గల పట్టాదారులకు 1961 ది లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డిఫరెన్షియల్ బోనసుల కోసం, తరగతులుగా పోలసీల విభజనము) నియమావళిలో పేర్కొనబడిన 'ఇండిసీస్' ఆధారంగా బోనసులు కేటాయించబడినవి.

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

योगक्षेमं वहाम्यहम्

ASP/LIC/SP-58 TEL

ఏలూరు వినియోగదారుల సహకారసంఘం

నూతన కార్యవర్గ సభ్యులు

ఏలూరు, జనవరి 1 : ఏలూరు పట్టణ వినియోగదారుల సహకార సంఘానికి ఈనాడు జరిగిన సభ్యులలో మరల పాలకవర్గము నిన్న ఎన్నికైంది : అధ్యక్షులు : శ్రీ మొలుగు పాలిదారాలయ్య, కార్యదర్శి : శ్రీ మాగంటి సీతారామయ్య, కోశాధికారి : శ్రీ కొమ్మన నారాయణమూర్తి, సభ్యులు : శ్రీ ఎం. లక్ష్మణ మూర్తి, గాంధీనగర్ : శ్రీ ఆనందం అప్పారావు, రామచంద్రరావుపేట : శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ, మెయిన్‌బజారు : శ్రీ ఎం. శ్రీరంగం పిల్లంగారా పోటీలేకుండా ఎన్నికైనారు.

కోశాధికారి : శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ, ఆడిటర్ శ్రీ పి. పోతురాజు.

శ్రీ మొలుగు పాలిదారాలయ్య అధ్యక్షులుగాను శ్రీ కొమ్మన నారాయణగారు కార్యదర్శులుగాను ఎన్నికయ్యారు. (వ్యా.)

రాయచూర్, జనవరి 1 : మూడవ ప్రణాళికలో, ఏడాదికి రు. 120 కోట్ల జాతీయ పెట్టుబడి పథకంక్రింద పెట్టుబడి చేయాలనే లక్ష్యం నిశ్చయంగా సాధించగలమని, జాతీయ పెట్టుబడి ఉద్యమం స్వయంపోషకత, శ్రీ ఆర్.జి. ఖేదేకర్, నేడిక్కడ స్పష్టంగా చెప్పారు.

రాష్ట్ర వార్తలు

నిరాడంబరంగా రిపబ్లిక్ దినోత్సవకార్యక్రమాలు

(పేజీ 6 తరువాత)

సభలు సమావేశాలు

"ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో పరిశ్రమల కార్మికులు—యజమానులకు మధ్య ఉండవలసిన సంబంధాలు" గూర్చి, ఆంధ్ర ప్రదేశ్ పరిశ్రమల యజమానుల సమాఖ్య, గుంటూరు రోటరీక్లబ్ సహకారంతో ఆధ్వర్యాన గుంటూరు ఎ. సి. హాలులో (పిండూ కళాశాల) ఏర్పాటుకావుచున్నట్లు కేంద్ర కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఈ 7 వ తేదీ ఉదయం ప్రారంభోత్సవం జరుపుతారు. రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ జి. వి. గురుమూర్తి అధ్యక్షత వహిస్తారు.

* * *

గుంటూరు రోటరీక్లబ్ అధ్యక్షుడు శ్రీ జి. పుల్లారావు ఈ 4 వ తేదీన తెనాలిలో రోటరీక్లబ్ ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి దీనికు ప్రారంభోత్సవం జరుపుతారు. తెనాలి వైశ్యసంఘం భవనంలో 4 వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఈ కార్యక్రమం ఏర్పాటు అవుతుంది.

* * *

విజయవాడ, జనవరి 2 : ఆంధ్రప్రదేశ్ తొమ్మిదవ దివ్యజీవనమహోత్సవ ఈనెల 8, 9, 10 తేదీలలో శ్రీ స్వామి చిదానంద సరస్వతీజీ మహారాజ అధ్యక్షతన విజయవాడ లైట్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో జరుగుతుంది.

రు 4 వేల నగలు అపహరణ

తాడేపల్లిగూడెం పోలీసులచే పట్టివేత : ఇద్దరి అరెస్టు

(పేజీ 6 తరువాత)

Printed and published for Nageswara Rao Estates. Private Ltd., by S. Radhakrishna at The Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3 Editor; S. Sambhu Prasad. Phone; Vijayawada 2667 2660